

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 సంచిక : 103 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 12-04-2026 పేజీలు :12 వెల :03/-


క్రికెట్ కోసం చనిపోవాలనుకున్నా



## తెలంగాణ 'ప్రజావాణి'కి మధ్యప్రదేశ్ అధికారుల ప్రశంసలు




హైదరాబాద్, ఏప్రిల్ 11 తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'ప్రజావాణి' జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతోంది. శనివారం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తహసీల్దార్ల ప్రతినిధి బృందం హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్‌ను సందర్శించింది. అక్కడ జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమ తీరుతెన్నులను, దరఖాస్తుల స్వీకరణ మరియు పరిష్కార ప్రక్రియను వారు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న పరిపాలనా దక్షతను, పారదర్శకతను వారు కొనియాడారు. ప్రజల సమస్యలను నేరుగా వినేందుకు ప్రభుత్వం కల్పించిన ఈ వేదిక ఒక ఆదర్శవంతమైన నమూనా అని వారు ప్రశంసించారు. ప్రజావాణిలో అనుసరిస్తున్న క్రమబద్ధమైన విధానం మరియు ఫిర్యాదుల పరిష్కారంలో చూపిస్తున్న వేగం మధ్యప్రదేశ్ అధికారులను విశేషంగా ఆకర్షించాయి. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక డ్యాష్‌బోర్డ్, ఆన్‌లైన్ ట్రాకింగ్ సిస్టమ్ అద్భుతంగా ఉన్నాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ పద్ధతి వల్ల సామాన్యులకు ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని, సేవల డెలివరీలో పారదర్శకత వస్తుందని వారు పేర్కొన్నారు. తెలంగాణలో విజయవంతంగా కొనసాగుతున్న ఈ 'ప్రజావాణి' నమూనాను తమ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కూడా అమలు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఈ బృందం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఇప్పటికే రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని, సుమారు 74 శాతం పరిష్కార రేటుతో దూసుకుపోతోంది.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ కానున్న మంత్రి లోకేశ్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి ఇటీవల పూర్తి చట్టబద్ధత లభించిన సంగతి తెలిసిందే. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్రతో అమరావతి రైతులు, ఏపీ ప్రజల కల నెరవేరింది. రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ప్రత్యేక ధన్యవాదాలు తెలపాలని కూటమి నేతలు నిర్ణయించుకున్నారు. ఈ మేరకు రాష్ట్రపతిని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు కలవనున్నారు. సోమవారం నాడు ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతి ముర్ముతో భేటీ కానున్నారు. రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ ఆమోదం తెలపడంపై ఏపీ ప్రజల తరఫున కృతజ్ఞతలు చెప్పనున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ఆమెకు అమరావతి విశిష్టతలు తెలియజేసే బుక్ లెట్‌ను అందజేయనున్నారు. ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధాని అమరావతే అంటూ సభ్యులు తీర్మానం చేశారు. ఈ తీర్మానాన్ని పార్లమెంట్ ఉభయ సభలకు రాష్ట్ర ప్రభుత్వం పంపింది. అనంతరం లోక్ సభలో ఏప్రిల్ 1న బిల్లు చర్చకు రాగా దాదాపు అన్నీ పార్టీలు మద్దతు తెలిపాయి. మరుసటి రోజున రాజ్యసభకు బిల్లు వెళ్లగా అక్కడా గ్రీన్ సిగ్నల్ లభించింది. దీంతో రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. ఏప్రిల్ 6న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దీన్ని పరిశీలించి ఆమోదించారు. అదే రోజు రాత్రి 10 గంటల కల్లా గెజిట్ నోటిఫికేషన్ సైతం వెలువడింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం సబ్ సెక్షన్-2లో రాజధానిగా అమరావతిని పేర్కొంటూ కేంద్ర న్యాయ శాఖ గెజిట్ విడుదల చేసింది. దీంతో అమరావతి శాశ్వత రాజధానిగా కేంద్రస్థాయిలో చట్టబద్ధ రక్షణ లభించింది.

## మూడు పార్టీలు కలిసి పని చేస్తే తిరుగుండదు –సీఎం చంద్రబాబు



అమరావతి: ప్రజా ప్రతినిధులు, అధికారులు పని తీరు ఏ విధంగా ఉందనే అంశంపై ఎప్పటికప్పుడు విశ్లేషించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. వచ్చిన సర్వే నివేదికలకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేసుకోవాలని ఆదేశించారు. పక్కా సర్వేలు చేసి టికెట్లు ఏ విధంగా ఇచ్చామో.. ఇప్పుడూ అదే విధంగా సర్వేలు చేయిస్తున్నామని తెలిపారు. కాకినాడ జిల్లా ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉభయ గోదావరి జిల్లాలు అద్భుతంగా ఉన్నాయని.. ప్రజలతో మమేకమైతే భవిష్యత్తులో చక్కటి విజయం దక్కించుకోవచ్చని చెప్పారు. కులాలకతీతంగా అభివృద్ధి, సంక్షేమం చేపడుతున్నామని.. దానికి అనుగుణంగానే అన్ని కులాల్లో ఆదరణ పెరగాలని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రభుత్వ సేవల్లో చిన్నపాటి లోపాలు కూడా ఉండకూడదని.. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి నెల్లూరు మోడల్ అవలంభించాలని సూచించారు. సోషల్ మీడియాలోనూ ప్రచారం పెద్దఎత్తున చేపట్టాలన్నారు. చెడు ప్రచారం వేగంగా వెళ్తుందని.. మంచి ప్రచారం నెమ్మదిగా వెళ్తుందని దీన్ని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యేలు వ్యవహరించాలని హితవుపలికారు. కూటమి పార్టీలు సమన్వయంతో పని చేయాలని.. మూడు పార్టీల కేడర్ కలిసి పని చేస్తే తిరుగుండదని ప్రజాప్రతినిధులకు చెప్పారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నారాయణ, కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎస్పీ బిందు మాధవ్ హాజరయ్యారు. అలాగే కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, రామచంద్రపురం ఎమ్మెల్యే, మంత్రి వాసంశెట్టి సుభాశ్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, తుని ఎమ్మెల్యే యనమల దివ్య, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, ఎమ్మెల్సీ హరిప్రసాద్ పాల్గొన్నారు.

## తమిళనాడు ఎన్నికల వ్యూహాలపై సమావేశం



చెన్నై, ఏప్రిల్ 11 రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వ్యూహాలపై చెన్నైలో కీలక సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ ఏఐసీసీ పరిశీలకుడు, తెలంగాణ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశానికి సీనియర్ ఏఐసీసీ పరిశీలకుడు ముకుల్ వాస్నిక్, తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కే సేలు పెరుమాళ్ హాజరయ్యారు. పార్టీ ఎన్నికల ప్రచార వ్యూహాలను సమగ్రంగా చర్చించారు.

## పూలే జయంతి –సీఎం రేవంత్ రెడ్డి నివాళులు



హైదరాబాద్, ఏప్రిల్ 11 మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు నేటికీ ప్రాసంగికమని తెలిపారు.

## పూలే స్ఫూర్తిగా ముందుకు సాగాలి




శ్రీకాకుళం కలెక్టరేట్, ఏప్రిల్ 11 సామాజిక సమానత్వం కోసం పరితపించిన పూలే ఆశయాలను స్ఫూర్తి గా తీసుకుని ముందుకు సాగాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. సంఘ సంస్కర్త జ్యోతిబాపూలే పూలే జయంతి సందర్భంగా స్థానిక బీసీ భవన్‌లో ఆయన చిత్ర పటానికి ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి పూలమాల వేసి నివాళి అర్పించారు. మహాత్మా జ్యోతిబా పూలేకు నిజమైన నివాళి అని బీసీ భవనానికి కలెక్టర్ నిధుల నుంచి తక్షణం నిధులు కేటాయించి విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## అందరి చూపు ఇస్లామాబాద్ వైపు



మధ్యప్రాచ్యంలో యుద్ధ పరిస్థితులు యావత్ ప్రపంచాన్ని అనిశ్చితిలోకి నెట్టేశాయి. అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంతో ప్రపంచ దేశాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నాయి. ఇంధన కొరతతో అల్లాడి పోయాయి. వ్యాపార, వాణిజ్య మార్కెట్లపై తీవ్ర ప్రభావం పడింది. ఇరాన్‌పై అమెరికా- ఇజ్రాయిల్ సంయుక్త దాడులు జరపడం, అదే స్థాయిలో ఇరాన్ నుంచి ప్రతిదాడులు ఎదురు కావడంతో యుద్ధం నలభై రోజులకుపైగానే కొనసాగింది. యుద్ధం విరమించాలంటూ పలు ప్రపంచ దేశాలు విజ్ఞప్తులు చేస్తున్నా ఎలాంటి ఫలితం కనబడలేదు. చివరకు పాకిస్తాన్ అభ్యర్థన మేరకు రెండు వారాల పాటు తాత్కాలిక కాల్పుల విరమణ ఉంటుందని ఇటీవలే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెల్లడించిన విషయం తెలిసిందే.


## గాజాపై ఇజ్రాయిల్ దాడి



అల్ జజీరా జర్నలిస్ట్ మహమ్మద్ విషా మృతి. గాజా నగరానికి పశ్చిమాన ఉన్న తీరప్రాంత రహదారి అయిన అల్-రషీద్ వీధిలో ఆయన ప్రయాణిస్తున్న కారుపై దాడి జరిగింది. దీంతో అల్ జజీరా ముబాషర్ కరస్పాండెంట్ అయిన విషా గాజాలో మరణించారు. ఈ వైమానిక దాడి కారణంగా కారు మంటల్లో కాలిపోయిందని స్థానికులు తెలిపారు. అక్టోబర్ 2023లో గాజాలోని పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ జాతి నిర్మూలన యుద్ధాన్ని ప్రారంభించి నప్పటి నుంచి గాజా స్ట్రిప్‌లోని జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుంటోంది. అప్పటి నుంచి గాజాపై జరిగిన ఇజ్రాయిల్ దాడుల్లో కనీసం 262 మంది జర్నలిస్టులు మరణించారని గాజా ప్రభుత్వ మీడియా కార్యాలయం పేర్కొంది. "యుద్ధ విరమణ" అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇజ్రాయిల్ సైన్యం సుమారు 2,000 ఉల్లంఘనలకు పాల్పడిం దని గాజా ప్రభుత్వ మీడియా కార్యాలయం చెబుతోంది.

# రిలే నిరాహార దీక్షకు అనుమతి నిరాకరణ

- కర్నూలు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఆదేశం
- గౌరవ న్యాయస్థానాలను ఆశ్రయించాలని సూచన


PROCEEDINGS OF THE SUB DIVISIONAL POLICE OFFICER, KURNOOL
PRESENT : SRI J. BABU PRASAD
ORDER:
SUB-DIVISIONAL POLICE OFFICER, KURNOOL.

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు డి.ఐ.జి కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపట్టేందుకు అనుమతి కోరుతూ దాఖలైన దరఖాస్తును పోలీస్ శాఖ తిరస్కరించింది. ఈ మేరకు కర్నూలు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (గ్రాణూగా) శ్రీ జె. బాబు ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళ్తే: కర్నూలు పట్టణం న్యూ ఎన్జీవోస్ కాలనీకి చెందిన 'విశ్లేషణ' మ్యాగజైన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ఆవుల లలితమ్మ, ఈ నెల 13.04.2026 నుండి 18.04.2026 వరకు డి.ఐ.జి కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేసేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులను కోరారు. అనుమతి నిరాకరణకు కారణం: ఈ దరఖాస్తును పరిశీలించిన ఎస్.డి.పి.ఓ, ప్రస్తుత పరిస్థితులు మరియు ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని దీక్షకు అనుమతిని నిరాకరిస్తున్నట్లు స్పష్టం చేశారు. బాధితురాలికి ఏవైనా ఫిర్యాదులు లేదా సమస్యలు ఉంటే, వాటి పరిష్కారం కోసం సంబంధిత గౌరవ వేదికలను లేదా గౌరవ న్యాయస్థానాలను ఆశ్రయించి తగిన పరిష్కారం పొందాలని ఆ ఉత్తర్వులో సూచించారు.

# పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 11:

పంచాయతీరాజ్ చట్టాన్ని బలోపేతం చేసేందుకు, దాన్ని విధిగా అమలు చేసేందుకు గాను పలువురు కార్యదర్శులకు శ్రీకాళహస్తిలో నాలుగు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న బీకోడూరు, గాలి చెన్నయ్యపాలెం, సోమయాజుల పల్లె గ్రామపంచాయతీ కార్యదర్శులు రామ గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ శ్రీ కాంత్ లు శిక్షణ తరగతులకు హాజరయ్యారు. పంచాయతీరాజ్ చట్టం, వాటికి సంబంధించిన సెక్షన్లు అమలు ప్రకారం పని చేయాలని శిక్షణ నిర్వాహకులు సూచించారు. గ్రామస్థాయిలో పంచాయతీరాజ్ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. శనివారం శిక్షణ తరగతులు ముగింపు సందర్భంగా కార్యదర్శులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

# సర్పంచులకు వైయస్సార్ పార్టీ సన్మానం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 11:

బండి ఆత్మకూరు మండల సర్పంచులకు వైయస్సార్ పార్టీ శనివారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈనెల రెండవ తేదీ నాటికి సర్పంచుల పదవీకాలం ముగిసింది. గత వైఎస్ఆర్ ప్రభుత్వ హయాంలో బండి ఆత్మకూరు మండలంలో మెజార్టీ సర్పంచ్ స్థానాలను వైయస్సార్ పార్టీ కైవసం చేసుకుంది. సర్పంచ్ల పదవీకాలం ముగిసిన సందర్భంగా శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ లకు శనివారం నంద్యాలలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచ్ లతోపాటు ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లకు కూడా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శాలువాతో పూల మాలలతో సర్పంచ్లను సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో సర్పంచులు సంపూర్ణ సహకారం అందించారని కొనియాడారు. ఈ సహకారాన్ని రాబోవు రోజుల్లో కూడా వైఎస్ఆర్ పార్టీకి అందించాలని విజ్ఞప్తి చేశారు. రాబోవు రోజుల్లో భవిష్యత్తు మనదే కాబట్టి, వైయస్ఆర్ పార్టీ కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. త్వరలో జరుగ బోతున్న స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ సిద్ధం కావాలని, ఇందుకు తన వంతు సహకారం సంపూర్తిగా ఉంటుందని సన్మాన కర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త భువనేశ్వర్ రెడ్డి తో పాటు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపరేషన్ "వజ్రప్రహార్" లో భాగంగా ఆత్మకూరు సబ్ డివిజన్ లో కార్డన్ అండ్ సర్చ్ నిర్వహణ







నేర నియంత్రణకు,మాదక ద్రవ్యాల నియంత్రణకు ఈ కార్డన్ &సెర్చ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెల్పిన డి.ఎస్.పి రామంజి నాయక్ . ముఖ్యమైన ప్రాంతాలు,అనుమానితుల ఇల్లు,శివారు ప్రాంతాలను తనిఖీ చేసినట్లు వెల్లడి.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

గౌరవ డి జి పి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఆదేశముల మేరకు ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ ఐపీఎస్, ఐ జి పి పర్యవేక్షణలో, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు ఆత్మకూరు సబ్ డివిజన్ డి.ఎస్.పి రామంజి నాయక్ ఆద్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా,అమలాపురం,కృష్ణపురం మొదలగు ప్రాంతాలలో సుమారు 35 మంది పోలీసు సిబ్బందితో నేడు కార్డన్ &సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించబడింది. ఈ సంధర్భంగా రామంజి నాయక్ మాట్లాడుతూ నేరగాళ్ల కదలికలను కనిపెట్టేందుకు మరియు మారుమూల ప్రాంతాలను తనిఖీ చేసేందుకు ఈ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. అనుమానితులు , నేరచరిత్ర గలవారి ఇళ్ళలో తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు, అద్దె ఇళ్లు,ఖాళీ భవనాలు, ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో పోలీసులు సోదాలు నిర్వహించారు. రౌడీ షీటర్లు మరియు సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను పిలిపించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించి వారికీ సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. అనంతరం ప్రజలతో సమావేశం నిర్వహించి నేర నియంత్రణకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" కింద ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో ఆత్మకూరు టౌన్ మరియు రూరల్ ఇన్స్పెక్టర్లు మహేశ్వర్ రెడ్డి ,సురేశ్ కుమార్ రెడ్డి,నారాయణ రెడ్డి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన నాయకులు

పల్లె వెలుగు నంద్యాల రూరల్.

భారతదేశం తొలి ఉద్యమకారుడు, సామాజిక విప్లవ జ్యోతి, అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని నేడు దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని పద్మావతి నగర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే గ్రహానికి పూలమాల వేసిమహాత్మా జ్యోతిరావు పూలే కి జై భారత్ మాతాకీ జై, జై భారత్, జోహార్ మహాత్మా జ్యోతిరావు పూలే అంటూ నినాదాలతో ఘనమైన నివాళి అర్పించి నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే భారత దేశపు గొప్ప సంఘసంస్కర్త, తత్వవేత్త, రచయిత, విద్యావేత్త, సామాజిక విప్లవ జ్యోతి అంటూ కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే 1827 మహారాష్ట్రలో జన్మించారు మహాత్మా జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి మహిళా విద్య కోసం బాలికల కోసం 1848లో పాఠశాలను స్థాపించారు. భార్యాభర్తలిద్దరూ 1873లో సత్యశోధక సమాజ్ స్థాపించి బడుగు బలహీన వర్గాల కోసం మహిళల కోసం ప్రజల కోసం సమాన హక్కుల కోసం విద్య కోసం తమ సంపదను తమ జీవితాలను అంకితం చేసిన గొప్ప సంస్కర్తలైన వారిని సేవా నిరతిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇవ్వవలసిందిగా కోరుకుంటూ వారికి ఇష్టమైన విద్య, సమాజ సేవ కు నేటి విద్యార్థులు యువకులు ఆదర్శంగా తీసుకుని ఆచరణ



దిశగా దేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయికి చాటి చెప్పాలని కోరారు. బాలికల విద్య కోసం వితంతువుల పునర్వివాహ కోసం మహిళ సాధికారత కోసం చేసిన సేవ మహోన్నతమైనదని విద్యార్థులు గుర్తించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య సీనియర్ మైనార్టీ నాయకులు అహ్మద్ భాషా, హుస్సేన్ భాష, ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవకారుడు జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగిద్దాం: ఎమ్మెల్యే కోట్ల

ప్యాపిలి టీడీపీ కార్యాలయంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు.. ముఖ్య అతిథిగా నివాళులర్పించిన డోన్ ఎమ్మెల్యే

పల్లె వెలుగు -ప్యాపిలి

సమాజంలో అసమానతలను రూపుమాపి, అణగారిన వర్గాల బతుకుల్లో వెలుగులు నింపిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి కొనియాడారు. శనివారం ప్యాపిలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను కూటమి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోట్ల ముఖ్య అతిథిగా విచ్చేసి, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో నివాళులర్పించారు. అణగారిన వర్గాల గొంతుక పూలే: ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ.. దేశంలో విద్యా విప్లవానికి పూలే ఆద్యుడని, ముఖ్యంగా మహిళలు, వెనుకబడిన



తరగతుల అభివృద్ధి కోసం ఆయన పడిన తపన అద్వితీయమని అన్నారు. సామాజిక న్యాయం కేవలం మాటల్లో కాకుండా చేతల్లో చూపాలని పూలే ఆనాడే పోరాడారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువతకు స్ఫూర్తిప్రదాత నేటి తరం యువత పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అక్షరజ్ఞానమే అసలైన ఆయుధమని నమ్మిన పూలే మార్గంలో నడిచి, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. సమానత్వమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కూడా



అడుగులు వేస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈవేడుకల్లో భాగంగా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పూలే చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యాలయం మొత్తం కార్యకర్తల రాకతో సందడిగా మారింది. కార్యక్రమంలో లక్క సాగరం లక్ష్మిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, టి శ్రీనివాసులు,రాజా నారాయణ మూర్తి, ఖాజాపీర్,రమేష్ రెడ్డి,ఆర్ ఈ నాగరాజు, సుదర్శన్, కొంగనపల్లె మధు, ప్రసాద్ రెడ్డి, డిష్ శ్రీను పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ వజ్రపహార్ లో భాగంగా విస్తృత తనిఖీలు







**నేర రహిత సమాజమే లక్ష్యంగా మరియు మాదకద్రవ్యాల నివారణలో భాగంగా కార్డెన్ అండ్ సర్చ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించిన పోలీసు అధికారులు.**

**అనుమానిత ప్రాంతాలు నేరచరిత్ర గల వారి ఇళ్లలో తనిఖీలు.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

గౌరవ డి జి పి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఆదేశముల మేరకు ఈగల్ చీఫ్ ఆకె రవికృష్ణ ఐపీఎస్, ఐ జి పి పర్యవేక్షణలో, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆధ్యర్యములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం " ఆపరేషన్ వజ్రప్రహార్ "లో భాగంగా నేర రహిత సమాజమే లక్ష్యంగా చేపట్టిన ఈ 'కార్డన్ సెర్చ్' నంద్యాల జిల్లా లోని నాలుగు నంద్యాల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు,ఢోన్ పోలీసు సబ్ డివిజన్లలో 11.04.2026 శనివారం రోజు తెల్లవారుజామున మెగా కార్టన్ &సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించబడింది. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టబడ్డాయి. శనివారం తెల్లవారుజామున నంద్యాల పట్టణంలోని హాట్స్పాట్ ఏరియా అయిన బయటి పేట మరియు దాని చుట్టుపక్కల ప్రాంతాలలో నంద్యాల ఏ ఎస్ పి ఎం.జావళి ఐపీఎస్ ఆధ్వర్యంలో సిఐ-3, ఎస్ ఐ-1 మరియు సిబ్బంది-25 మందితో మెగా కార్డను సెర్చ్ నిర్వహించబడింది. 25 మంది అనుమానితుల ఇళ్లను చెక్ చేయడమైనది మరియు 20 వాహనాలను చెక్ చేసి రిలీజ్ చేయడమైనది, ఒక వాహనమును సరైన పత్రాలు లేని కారణంగా సీజ్ చేయడమైనది మరియు ఇద్దరు పాత గంజాయి నేరస్తుల ఇళ్ళను, రౌడీ -1 , సస్పెక్ట్-1 చెక్ చేయడం అయినది. బయటిపేట లోని సుమారు 200 మంధి ప్రజలతో పోలీసులు మమేకమై గంజాయి, ఇతర డ్రగ్స్ ఎవ్వరు వాడకూడదని మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ మాదక ద్రవ్యాల జోలికి వెల్లమని వాటికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం జావళి ఐపీఎస్ ప్రజలతో ప్రతిజ్ఞ చేపించడమైనది.నేటి తెల్లవారుజామున 06.00 గంటల నుండి 08.00 గంటల మధ్య ఆత్మకూరు మండలంలోని అమలాపురం కృష్ణాపురం గ్రామము మరియు అమలాపురం గ్రామాలలో ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ పర్యవేక్షణలో ఆత్మకూరు సిఐ, రూరల్ సీఐ మరియు 2- ఎస్ఐ లు 30 - సిబ్బంది తో మెగా కార్డన్ & సెర్చ్ నిర్వహించబడింది. 15 మంది అనుమానుతుల ఇళ్లను చెక్ చేయడము అయినది. మరియు సరైన పత్రాలు లేని 6 వాహనాలను సీజ్ చేయడమైనది మరియు 6 గురు పాత గంజా నేరస్తుల ఇళ్లను చెక్ చేయడమైనది. రౌడీషీటర్స్ 3 రిని చెక్ చేయడమైనది. గ్రామాల్లోని లోని ప్రజలతో పోలీసులు మమేకమై గంజాయి, ఇతర డ్రగ్స్ ఎవ్వరు వాడకూడదని మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ మాదక ద్రవ్యాల జోలికి వెల్లమని వాటికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని సుమారు 100 మంధిప్రజలతో ప్రతిజ్ఞ చేపించడమైనది.
నేడు 05.30 శీ 07.30 గంటల మధ్య ఆళ్లగడ్డ పట్టణం లోని హాట్స్పాట్ ఏరియా అయిన టిడ్కో ఇళ్ల సముదాయము,దాని చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఆళ్లగడ్డ సిఐ ఆద్వర్యములో సిఐ -2 , ఎస్ ఐ-3, సిబ్బంది-22 తో మెగా కార్డన్ & సెర్చ్ నిర్వహించబడింది. 30 మంది అనుమానుతుల ఇళ్లను చెక్ చేయడము అయినది. మరియు 60 వాహనాలను చెక్ చేసి సరైన పత్రాలు లేని 15 వాహనాలపై మోటార్ వెహికల్ యాక్ట్ రూల్స్ మేరకు ఫైన్ ఇంపోస్ చేయడమైనది మరియు ఇద్దరు పాత గంజా నేరస్తుల ఇళ్లను చెక్ చేయడమైనది. వారిలో అరెస్టు వారెంట్ వున్న బనాల వాసు ను అదుపులోనికి తీసుకోవడము అయినది. అక్కడ వున్న సుమారు 200 మంది ప్రజలతో పోలీసులు మమేకమై గంజాయి, ఇతర డ్రగ్స్ ఎవ్వరు వాడకూడదని మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ మాదక ద్రవ్యాల జోలికి వెల్లమని వాటికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని అక్కడ వున్న ప్రజలతో ప్రతిజ్ఞ చేపించడమైనది.
నేటి తెల్లవారుజామున 05.30 శీ 07.30 గంటల మధ్య ఢోన్ పట్టణం లోని ఎశేంజూశే ఏరియా అయిన చిగురుమానుపేట, రైల్వే స్టేషన్, ఆర్ఎస్ దగ్గర వున్న బస్ స్టాప్ చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఢోన్ ఎస్ డి పి ఓ శ్రీనివాస్ ఆద్వర్యములో జాయింట్ కేశవ్ బై లోకల్ పోలీస్ జీ ఆర్ పి మరియు ఆర్ పి ఎఫ్ లతో సిఐ లు 03. ఎస్ ఐ లు06. ఏఎస్ఐ లు 5, హెడ్ కానిస్టేబుల్స్ 6, పోలీసులు - 60 లతో మెగా కార్డును సెర్చ్ నిర్వహించబడింది. =శీషుఅవం & ాబంజూవవ్ ఎశీబంవం రౌడీ మరియు సస్పెక్ట్ హౌసెస్ 9 పాత నేరస్తుల ఇళ్లను చెక్ చేయడము అయినది. మరియు 30 వాహనాలను చెక్ చేసి సరైన పత్రాలు లేని 8 వాహనాలను వాటికి సరైన పత్రాలు చూపిస్తే వాటిని రిలీజ్ చేస్తామని చెప్పినారు. ఢోన్ పట్టణము లోని ప్రజలతో పోలీసులు మమేకమై గంజాయి, ఇతర డ్రగ్స్ ఎవ్వరు వాడకూడదని మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ మాదక ద్రవ్యాల జోలికి వెల్లమని వాటికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని సుమారు అక్కడ వున్న 125 మంధి ప్రజలతో ప్రతిజ్ఞ చేపించడమైనది. జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలను కాపాడటంలో ఎస్పీ మార్గనిర్దేశంలో నంద్యాల జిల్లా పోలీస్ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.

# స్థానిక ఎన్నికలే లక్ష్యం.. పార్టీ బలోపేతమే మార్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి





**పల్లె వెలుగు -ప్యాపిలి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయభేరి మోగించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ప్యాపిలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పట్టణ స్థాయి నాయకులు, కార్యకర్తలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామ స్థాయి నుండి పటిష్టమైన కమిటీలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ, పార్టీ పునాదులు బలంగా ఉండాలంటే గ్రామ వార్డు స్థాయిలో కమిటీలు క్రియాశీలకంగా పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో బలమైన కమిటీలను ఏర్పాటు చేయాలి. నిరంతరం ప్రజలతో మమేకమవుతూ పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయాలి. కమిటీలు ఎంత సమర్థవంతంగా పనిచేస్తే, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలు అంత మెరుగ్గా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా పార్టీపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించాలని కోరారు. "వ్యక్తిగత విభేదాలకు తావివ్వకుండా, పార్టీ ప్రయోజనాలే పరమావధిగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలి. ఐక్యమత్యంతో పనిచేసి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయానికి బాటలు వేయాలి. కార్యకర్తల్లో నూతనోత్తేజం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే స్వయంగా దిశానిర్దేశం చేయడంతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ సమావేశంలో లక్క సాగరం లక్ష్మిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, టి శ్రీనివాసులు,రాజా నారాయణ మూర్తి, ఖాజాపీర్,రమేష్ రెడ్డి,సీమ సుధాకర్ రెడ్డి,కుమ్మరి సుధాకర్,ఆర్ ఈ నాగరాజు, సుదర్శన్, కొంగనపల్లె మధు, ప్రసాద్ రెడ్డి,,సత్యం,రాజశేఖర్,చల్లావీరా,దీపు,రాము, వెంకటేష్, రమేష్,డిష్ శ్రీను, నారాయణ, కొదిరప్ప, పుల్లారెడ్డి,రవి, ప్రతాపరెడ్డి, రాజారవి, కాంతారావు, కృష్ణయ్య,వెంకట్ రెడ్డి,విశ్వనాధ్ పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే199 వ జయంతి



**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 11**

ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలం కనకవీడు గ్రామంలో ఈరోజు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎస్సి, ఎస్టీ బీసీ అణగారి వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనకవీడు టిడిపి గ్రామ అధ్యక్షులు డబ్బాఈరన్న , డీలర్ దుబ్బన్న, ఈరన్న స్వామి , జీవన్ శివ ,ఈరన్న, ఏ జ్జీర్ ప్రకాశం రియు టిడిపి నాయకులు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# గజ్జహల్లి వీరన్న బావిలో కొనసాగుతున్న పూడికతీత

**శనివారం మరో రెండు సర్ప విగ్రహాల లభ్యం**

**దారి ఏర్పాటు చేయాలని భక్తుల విన్నతి**







**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 11**

మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో వెలిసిన చారిత్రక వీరన్న బావి వద్ద పూడికతీత పనులు ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్నాయి. గత 45 రోజులుగా నిరంతరాయంగా సాగుతున్న ఈ తవ్వకాల్లో భాగంగా, శనివారం మరో రెండు అపురూపమైన సర్ప విగ్రహాలు బయటపడ్డాయి. దీంతో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో బావి వద్దకు చేరుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.నెలన్నర రోజులుగా ఈ బావిలో పూడిక తీస్తున్న కొద్దీ నాగప్ప విగ్రహాలు బయటపడటం విశేషం. శనివారం బయటపడిన రెండు సర్ప విగ్రహాలను చూసి భక్తులు ఆనందపరవశులయ్యారు. ఈ విగ్రహాలకు తక్షణమే ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. బావి లోపల ఇంకా ఎన్ని విగ్రహాలు నిక్షిప్తమై ఉన్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. తవ్వకాలు సాగుతున్న కొద్దీ ఏదో ఒక అద్భుతం జరుగుతుండటంతో ఈ ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.విగ్రహాల వార్త తెలుసుకుని వస్తున్న భక్తులకు బావి వద్దకు చేరుకోవడం కష్టతరంగా మారింది. వీరన్న బావికి వెళ్లేందుకు సరైన దారి సౌకర్యం లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వర్షం కురిసినప్పుడు నడవడం కూడా కష్టంగా మారుతోందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వైభవంగా రామాలయం ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలు

ఏప్రిల్ 11. మెదక్ జిల్లా.పెద్ద శంకరంపేట్.పెద్ద శంకరంపేట లోని శ్రీ సీతారామచంద్రస్వామి పునః ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయంలో వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో పుణ్యాహవాచనము, నవగ్రహ పూజ, హోమము తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సీతారామ లక్ష్మణుల ఆంజనేయస్వామికి ప్రత్యేక అలంకరణ చేయడంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ రకాల పూలతో ఆలయాన్ని సర్వంగ సుందరంగా ముస్తాబు చేశారు. అధిక సంఖ్యలో మహిళలు భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరీ కనకరాజు బాధ్యులు రాగం సిద్దేశ్వర్ , మురళి పంతులు, కందుకూరి రవీందర్,అన్నారం సత్యనారాయణ, దస్వంత్ ,సుభాష్ గౌడ్, అనిల్ డాక్టర్,సంగమేశ్వర్, కృష్ణమూర్తి , సంతోష్ కుమార్ అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## 17వ సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

కరపత్రం విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 11**

నంద్యాలలో ఈనెల 17, 18, 19 తేదీలలో జరిగే 17వ సిఐటియు రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి రామాంజనేయులు,సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు పి గోవిందు బి రాముడు పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు కార్యాలయంలో సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాష్ట్ర మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కార్మిక వర్గం పోరాడి ప్రాణాలు అర్పించి త్యాగాలతో సాధించుకున్న 29 రకాల చట్టాలను బిజెపి ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో చట్టాలను రద్దు చేయడం జరిగింది . కార్పొరేట్లకు ఊడిగం చేయడానికి నాలుగు లేబర్ కోడ్లు గా మార్చి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చిందని విమర్శించారు. రోజుకు 8 గంటల పని విధానాన్ని రద్దు పరచి కూటమి ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని బదులుగా 10, 12 గంటలు పని వేళలుగా మార్పు చేయడం జరిగిందని తెలిపారు .అలాగే రాత్రి వేళలో మహిళలతో షిఫ్టులుగా పని చేయించాలని చట్టము తేవడం విచారకరమన్నారు. కార్మికులను మరింత దోపిడీగా చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రమదోపిడి చేయిస్తున్నారని తెలిపారు. కార్మికుల వేతనాలు పెరగ లేకపోవడం వల్ల వీరి కొనుగోలు శక్తి పడిపోయింది అన్నారు .సిఐటియు ఏర్పడిన 56 సంవత్సరాల కాలంలో కార్మిక వర్గ సమస్యలు పరిష్కార హక్కులు సంక్షేమం కోసం పోరాటాలు నిర్వహించి ఉద్యమాల ద్వారా అనేక విజయాలను సిఐటియు సాధించిందని తెలిపారు. 17వ తారీఖున నంద్యాల పట్టణంలో సిఐటియు 17వ రాష్ట్ర మహాసభలు ప్రారంభమవుతాయని అదే రోజు వేలాదిమందితో ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. కార్మికులు పెద్ద ఎత్తున కదలి రావాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు మండల నాయకులు బి శివలక్ష్మి ,ఏ సురేష్, ఎస్ నాగలక్ష్మి, జావీద్, యూనిస్ భాష, వై శివ, డి రవికుమార్, బి.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుదాం

టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గోవింద్ గౌడ్

ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 11**

సమాజంలో అంటరానితనం నిర్మూలన,అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుదామని మండల టిడిపి నాయకులు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో సామాజిక విప్లవకారుడు, గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోవింద్ గౌడ్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గోవింద్ గౌడ్,నాయకులు మాట్లాడుతూ ...సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి,మహిళా విద్య కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి గోవిందు గౌడ్ ను నాయకులు,ప్రజలు శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు పంపాపతి, ఎర్రి స్వామి, దిడ్డి వెంకటేష్, దిడ్డి నాగప్ప, మల్లయ్య,యువ నాయకులు భువనేష్ గౌడ్,రంజిత్ గౌడ్,ముల్లా వలి,దుర్గయ్య,పంచగుండిగ వెంకటేష్,మండల మైనార్టీ అధ్యక్షుడు మోయిన్, మైనార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహమాన్,యువ నాయకుడు గిరి,తెలుగు యువత మండల అధ్యక్షుడు బకాడి.వీరేష్,సింధువాలం మల్లి,బాగోడి రాము, జనసేన వెంకటేష్, గోవర్ధన్, వీరేష్,మల్లయ్య,నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు.



# పూలే ఆశయాలు ఆచరణలో పెట్టాలి మంత్రి ఎన్ఎండీ ఫరూక్







నంద్యాలలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు. సామాజిక సమానత్వానికి పూలే చూపిన మార్గం స్ఫూర్తిదాయకం. బాల్య వివాహాల నిర్మూలనకు సమాజం ముందుకు రావాలి.

పుస్తక పఠనం ద్వారా నాయకత్వ లక్షణాల వికాసం -జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం జీవితాంతం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ పిలుపునిచ్చారు. శనివారం నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ ఆర్చ్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే గారి 200వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, జిల్లా అధికారులు పాల్గొని పూలే విగ్రహానికి పుష్పమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జయంతోత్సవ సభను మంత్రి, కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ మాట్లాడుతూ పూలే భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పునాది వేసిన మహానుభావుడని పేర్కొన్నారు. కుల, మత వివక్షలను ఎదుర్కొంటూ సమాన హక్కుల కోసం పోరాడిన ఆయన జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విద్యే ప్రధాన సాధనమని పూలే చూపిన మార్గాన్ని అనుసరించడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు ప్రవేశపెట్టిన సంక్షేమ, సామాజిక సంస్కరణలను ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. ముఖ్యంగా మహిళల సాధికారతకు తీసుకున్న చర్యలు, వెనుకబడిన వర్గాలకు కల్పించిన అవకాశాలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని అన్నారు. మైనారిటీల కోసం గురుకుల విద్యా సంస్థలు, ఆరోగ్య సదుపాయాల విస్తరణ వంటి కార్యక్రమాలు సామాజిక న్యాయానికి దారితీసినవని వివరించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పేందుకు చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. స్త్రీ విద్య ప్రాధాన్యతను ఆయన ఎంతో ముందుగానే గుర్తించి, తన భార్య సావిత్రిబాయి పూలే సహకారంతో ఆడపిల్లల కోసం పాఠశాలలను స్థాపించడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. "ఒక మహిళ చదువుకుంటే ఒక కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుంది" అనే భావనను ప్రతి కుటుంబం ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు వంటి సామాజిక సమస్యలు ఇంకా కొంతవరకు కొనసాగుతున్నాయన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మహిళలను కనీసం డిగ్రీ స్థాయి వరకు చదివించి, వారు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా నిలబడేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. జ్యోతిబా పూలే పేరుతో బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రీ మరియు పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు ద్వారా వేలాది మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా బాలికల విద్యాభివృద్ధి కోసం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, మోడల్ స్కూల్స్ సమర్థవంతంగా పనిచేస్తున్నాయని వివరించారు. విద్యార్థుల పోషణ కోసం 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం', అవసరమైన విద్యాసామగ్రి కోసం 'విద్యార్థి మిత్ర' పథకం అమలు అవుతున్నాయని తెలిపారు. డిజిటల్ బోధన విధానాల ద్వారా విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. పుస్తక పఠనం అలవాటు ద్వారా జ్ఞానం పెరగడంతో పాటు నాయకత్వ లక్షణాలు అభివృద్ధి





చెందుతాయని, యువత దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం సామాజిక న్యాయం కోసం సాగిన నిరంతర పోరాటానికి ప్రతీక అని అన్నారు. బాల్య వివాహాలు, కుల అసమానతలు, వితంతు వివాహాల నిషేధం వంటి అనేక సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం సమాజాన్ని మార్పు దిశగా నడిపిందన్నారు. ఈ మార్పుకు మూలం విద్య మరియు చైతన్యమేనని, భావితరాలకు ఈ విలువలను చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు రమణయ్య గౌడ్, జిల్లెల్ల శ్రీనివాసులు, బాలస్వామి, నాగశేషుడు, సుధాకర్, రామచంద్రరావు, కొమ్ము పాలెం శ్రీనివాసులు, వేణుగోపాల్ నాయుడు తదితరులు జ్యోతిరావు పూలేను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, బీసీ సంక్షేమ అధికారి జగ్గయ్య, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్యాపిలిలో ఘనంగా కోట్ల రాఘవేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు



తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసిన నాయకులు, కార్యకర్తలు



**పల్లె వెలుగు -ప్యాపిలి**

యువ నాయకులు, నిరంతరం ప్రజా సేవలో తలమునకలయ్యే కోట్ల రాఘవేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు ప్యాపిలి పట్టణంలో శనివారం ఘనంగా జరిగాయి. ప్యాపిలి పట్టణ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయం వద్ద భారీ ఎత్తున సమీకరించి ఈ ఉత్సవాన్ని నిర్వహించారు. ముందుగా నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు తమ ప్రియతమ నాయకుడికి మద్దతుగా నినాదాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. నాయకుల ప్రశంసలు ఈ సందర్భంగా పట్టణ మండల నాయకులు మాట్లాడుతూ.. రాఘవేంద్ర రెడ్డి నాయకత్వ పటిమ, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత అసమానమైనవని కొనియాడారు. ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ, సమస్యల పరిష్కారానికి ఆయన చూపే చొరవ యువతకు గొప్ప స్ఫూర్తినిస్తుందని తెలిపారు. కోట్ల రాఘవేంద్ర రెడ్డి నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించి ప్రజలకు మరింత సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లక్క సాగరం లక్ష్మిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, టి శ్రీనివాసులు,రాజా నారాయణ మూర్తి, ఖాజాపీర్,రమేష్ రెడ్డి,సీమ సుధాకర్ రెడ్డి,కుమ్మరి సుధాకర్,ఆర్ ఈ నాగరాజు, సుదర్శన్, కొంగనపల్లె మధు, ప్రసాద్ రెడ్డి ,రాంమోహన్, సత్యం,రాజశేఖర్,చల్లావీరా,దీపు,దస్తగిరి,శివ, వెంకటేష్, రమేష్,ఎస్ కె వలి డిష్ శ్రీను,ప్రతాపరెడ్డి, చంద్రశేఖర్, రాజారవి, కాంతారావు, కృష్ణయ్య,వెంకట్ రెడ్డి,విశ్వనాథ్ పాల్గొన్నారు.

# 111 మంది రైతులకు డీ-నోటిఫై పత్రాలు కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ







**దీర్ఘకాల భూ సమస్యలకు పరిష్కారం. నంద్యాలలో ప్రత్యేక డ్రైవ్ ఫలితం. చుక్కల, 22ఏ భూముల సమస్యలకు క్లియర్ గ్రీన్ సిగ్నల్. 'మీ భూమి మీ హక్కు' లక్ష్యంతో ముందుకు జిల్లా యంత్రాంగం. ప్రతి 15 రోజులకు భూ సమస్యల పరిష్కారం - కలెక్టర్ హామీ. పారదర్శకంగా డీ-నోటిఫికేషన్ ప్రక్రియ. రైతుల సమస్యలకు తక్షణ పరిష్కారం - జిల్లా పరిపాలనకు ప్రజల ప్రశంసలు.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

జిల్లాలో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న చుక్కల భూములు, 22ఏ-1 నిషేధిత జాబితా భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తూ 111 మంది రైతులకు డీ-నోటిఫికేషన్ క్లియరెన్స్ పత్రాలను అందజేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్‌ఎస్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు ఈ పత్రాలను పంపిణీ చేశారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్‌ఓ రాము నాయక్, ఆర్డీఓలు, మండల తాసిల్దార్ లు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చుక్కల భూములు, 22 ఏ1 భూములు నిషేధిత జాబితాలో వుండి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి 111 మంది రైతులకు డీనోటిఫై చేసిన క్లియరెన్స్ పత్రాలు అందజేస్తున్నామన్నారు. జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి సుమారు 400 మంది ప్రజలు హాజరవుతుండగా, అందులో 90 శాతం సమస్యలు భూములకు సంబంధించినవేనని తెలిపారు. ముఖ్యంగా ఆన్‌లైన్ రికార్డుల్లో పేర్లు నమోదు కాకపోవడం, తప్పుగా ఇతరుల పేర్లు నమోదు కావడం వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. తహసీల్దార్‌లు రికార్డింగ్ అధికారులుగా మాత్రమే వ్యవహరిస్తారని, భూమి యాజమాన్యాన్ని నిర్ణయించే అధికారం వారికి లేదని స్పష్టం చేశారు. నమోదైన డాక్యుమెంట్లు, భూమిపై ఉన్న అనుభవం (పొజెషన్) ఆధారంగా నిజమైన హక్కుదారుల పేర్లను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయడం వారి బాధ్యత అని వివరించారు. జిల్లాలో భూవివాదాలకు ప్రధాన కారణాలు కుటుంబ తగాదాలు, ప్రభుత్వ భూములపై అక్రమ క్రయవిక్రయాలు అని కలెక్టర్ పేర్కొన్నారు. అసైన్డ్ భూములను అక్రమంగా కొనుగోలు చేయడం, అమ్మడం వంటి చర్యలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, ఇప్పటికే బనగానపల్లిలో జరిగిన ఇలాంటి అక్రమ విక్రయాలను రద్దు చేసినట్లు తెలిపారు. వాగులు, వంకలు, చెరువులు వంటి ప్రకృతి వనరులు సామాజిక ఆస్తి అని, వాటిని ఆక్రమించకుండా సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్ తరాలకు మంచి వనరులు అందించాలంటే ఇవి రక్షించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రెవెన్యూ నిర్ణయాలపై అసంతృప్తి ఉన్న వారు తహసీల్దార్ స్థాయి తర్వాత ఆర్డీవోకు అప్పీల్ చేసుకోవచ్చని, అనంతరం జాయింట్ కలెక్టర్ వద్ద రివిజన్ పిటిషన్ వేయవచ్చని, చివరికి హైకోర్టును ఆశ్రయించే అవకాశమూ ఉందని తెలిపారు. చుక్కల భూముల సమస్యకు చారిత్రక నేపథ్యం బ్రిటీష్ కాలంలో సర్వే సమయంలో పట్టాదారు వివరాలు లేని భూములకు 'చుక్కలు' గుర్తులు పెట్టడం వల్ల ఈ సమస్యలు ఉత్పన్నమయ్యాయని కలెక్టర్ వివరించారు. ఈ భూములను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం 2017లో డాటెడ్ ల్యాండ్స్ రెగ్యులరైజేషన్ చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఈ చట్టం ప్రకారం 2005కు ముందు నుంచి సాగులో ఉన్న లేదా అధీనంలో ఉన్న భూములను గుర్తించి అర్హులకు పట్టాదారు హక్కులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక కమిటీ ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తోందని వివరించారు. పెండింగ్ కేసులకు వేగవంత పరిష్కారం. జిల్లాలో సుమారు 150 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, అందులో 111 కేసులను పరిశీలించి ఆమోదించినట్లు తెలిపారు. మరో 280 ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఒకే సర్వే నంబరులో ఉన్న భూములను సబ్‌డివిజన్ చేసి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. మ్యుటేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తూ వీఆర్వో లాగిన్‌లో అప్లోడ్ అయిన దరఖాస్తులను తహసీల్దార్ స్థాయిలో త్వరితంగా పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. మొత్తం 29 వేల ఎకరాలకు సంబంధించిన 26 వేల మంది పట్టాదారుల సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పెండింగ్ కేసులను క్లియర్ చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. కొన్ని దరఖాస్తులు వాగు పోరంబోకు భూములు ఆక్రమించడం, కోర్టు వివాదాలు ఉండడం వంటి కారణాలతో తిరస్కరించినట్లు చెప్పారు. పారదర్శకత అవినీతి నిరోధం డీ-నోటిఫికేషన్ ప్రక్రియలో ఎవరైనా డబ్బులు అడిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీజీఆర్‌ఎస్ ద్వారా ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. మొత్తం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించిన తర్వాతే ఆదేశాలు జారీ చేస్తున్నామని స్పష్టం చేశారు. రైతుల సంతృప్తి ఒక రైతు తన 49 ఎకరాల భూమి సమస్యను కేవలం 6 నెలల్లో పరిష్కరించుకున్నట్లు పేర్కొంటూ, సాధారణంగా సంవత్సరాలు పట్టే సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు. భవిష్యత్ లక్ష్యాలు మిగిలిన కేసులను వచ్చే రెండు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఖరీఫ్ సీజన్ నాటికి రైతులు తమ భూములపై పూర్తి హక్కులు పొందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రీ-సర్వే కార్యక్రమం ద్వారా ప్రతి రైతుకు "మీ భూమి మీ హక్కు" కింద స్పష్టమైన పత్రాలు అందజేయడం లక్ష్యమని పేర్కొన్నారు. పాస్ పుస్తకాలలో తప్పులు ఉంటే సవరణ మాడ్యూల్ ద్వారా సరిదిద్ది రైతులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం 111 మంది రైతులకు కలెక్టర్ చేతుల మీదుగా డీ-నోటిఫై పత్రాలు అందచేశారు.

# గొప్ప ఉద్యమకారుడు జ్యోతిరావు పూలే

**జిల్లా అధ్యక్షులు యస్.దేవసహాయం**





**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 11**

నందవరం మండలం నది కైరవాడి విద్యా వాప్తికి, మహిళా సాధికారతకు, సామాజిక పరివర్తన కోసం తన జీవితాన్ని ధార పోసిన గొప్ప దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు యస్. దేవ సహాయం శనివారం నందవరం మండలంలోని కొత్త నది కైరవాడి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి వైస్ చైర్మన్ యం. సురేష్ వరప్రసాద్, కోర్ కమిటి సభ్యులు ఎల్ఐసి పరిగెల భాస్కర్ లతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే ద్వి శతాబ్ది జయంతి ఉత్సవాన్ని ఘనంగా ముందుగా మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దళితుల అభ్యున్నతి, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు ఆయన జీవితాంతం కృషిచేశారన్నారు. విద్య ప్రాముఖ్యతను సమాజానికి తెలియజేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సామాజిక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయ సాధనకు అందరం కృషిచేద్దాం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నది కైరవాడి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు -డీఎస్పీ రామాంజి నాయక్

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 11:**



సామాన్య ప్రజలు ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో కోరి ప్రమాదాలను తెచ్చుకోవద్దని ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ సూచించారు. వెలుగోడు పట్టణంలో పాత బస్టాండ్ వద్ద రోడ్డు ప్రమాదాల అంశంపై ప్రజలకు అవగాహన కలిగించే విషయంలో ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో చాలామంది హెల్మెట్ ను లభించడం లేదని అన్నారు. హెల్మెట్ ధరించని కారణంగా రోడ్డు ప్రమాదాలకు గురి అయినప్పుడు తలకు గాయాలు అయి ప్రమాదాల బారిన పడుతూ ఉన్నారని అన్నారు. తలకు బలమైన గాయాలు తగలడంతో చాలామంది వాహనదారులు కోమాలోకి వెళ్లిపోయిన సంఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కారణంగా విధివశాత్తు ఆ వాహనదారుడు చనిపోతే అతనిని నమ్ముకున్న భార్యా పిల్లలు రోడ్డున పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరిస్తే, ప్రమాదాలు జరిగిన నేపథ్యంలో స్వల్ప గాయాలతో బయటపడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అయినా వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడకాన్ని వినియోగించుకోవాలని డి.ఎస్.పి సూచించారు. అనంతరం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళలు బాలికల పట్ల అమర్యాదగా ప్రవర్తించకూడదని సూచించారు. చిన్నచిన్న విషయాలకే ఘర్షణపడి పోలీస్ స్టేషన్కు వచ్చి కేసులు పెట్టడం సరికాదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్ తో పాటు, టిడిపి పట్టణ అధ్యక్షులు మోమిన్ రసూల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డోన్‌లో వైభవంగా 'మైకేల్ స్విమ్మింగ్ పూల్ గేమింగ్ జోన్' ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి

**పల్లె వెలుగు -డోన్**





డోన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మైకేల్ స్విమ్మింగ్ పూల్ గేమింగ్ జోన్ ను శనివారం డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి స్విమ్మింగ్ పూల్‌ను పరిశీలించిన ఆయన, పట్టణ ప్రజలకు, ముఖ్యంగా యువతకు ఇటువంటి ఆధునిక క్రీడా సదుపాయాలు అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఘనంగా రాఘవేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు స్విమ్మింగ్ పూల్ ప్రారంభోత్సవం అనంతరం, యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలను అదే ప్రాంగణంలో అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ కేక్‌ను తెప్పించి రాఘవేంద్ర రెడ్డిచే కట్ చేయించారు. తమ అభిమాన నాయకుడు రాఘవేంద్ర రెడ్డికి కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాఘవేంద్ర రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించి, ప్రజలకు సేవ చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన మరియు బిజెపి పార్టీల కూటమి ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని తమ ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో లక్కసాగరం లక్ష్మిరెడ్డి, లక్ష్మీనారాయణ, సీమ సుధాకర్ రెడ్డి, రాఘవేంద్ర గౌడ్, ఆల మోహన్ పాల్గొన్నారు.

# చమురు నిక్షేపాల కోసం అన్వేషణ

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 11:**



బండి ఆత్మకూరు మండలంలోని చమురు నిక్షేపాలు ఉన్నాయని జోరుగా చర్చలు జరుగుతూ ఉన్నాయి. ఇందుకు సంబంధించి కొన్ని కంపెనీలు డ్రిల్లింగ్ తవ్వకాలను చేపడుతూ ఉండటంతో నిజంగా ఈ ప్రాంతంలో నిక్షేపాలు ఉన్నాయేమో అని పలువురు చర్చించుకుంటున్నారు. ఓఎన్జిసి సంస్థ ప్రతినిధులు గత రెండు రోజుల నుండి బండి ఆత్మకూరు మండలంలో డ్రిల్లింగ్ల ద్వారా త్రవ్వకాలను చేపడుతూ ఉన్నారు. శాటిలైట్ ద్వారా ఎన్నిక చేయబడిన ప్రాంతాలలో బోర్లను వేస్తూ చమురు నిక్షేపాల కొరకు అన్వేషిస్తున్నారు. గుర్తింపబడిన ప్రాంతాలలో వందల అడుగుల లోతులలో బోర్లు వేసి పరికరాల సహాయంతో తరంగాల ద్వారా నిక్షేపాల జాడను గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నారు. బండి ఆత్మకూరు గ్రామానికి సమీపంలో ఉన్న కర్నూలు కడప కాలువ వారధి సమీపంలో ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ బృందం ఇంధన గ్యాస్ నిక్షేపాల కోసం వేట ప్రారంభించారు. శాటిలైట్ ఇమేజ్ ల ఆధారంగా కొద్ది రోజుల నుండి సర్వే నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే బోర్లు వేస్తూ ఆయన ఇంధన నిక్షేపాల కోసం అన్వేషిస్తున్నామని కంపెనీ ప్రతినిధి పి ఆర్వో వాసంశెట్టి నూకరాజు శనివారం నాడు విలేకరులకు తెలిపారు.

# నవయుగ వైతాళికుడు జ్యోతిరావు పూలే

**నర్సాపూర్ ఏప్రిల్ 11 పల్లె వెలుగు**



మహాత్మా జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా టీఎస్ యుటిఎఫ్, నర్సాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి ఎస్ యు టి ఎఫ్ మెదక్ జిల్లా ప్రదాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, విద్యా హక్కు కోసం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత సంస్కర్తగా జ్యోతిరావు పూలే చిరస్థాయిగా నిలిచారు. మహిళా విద్యకు శ్రీకారం చుట్టి, సామాజిక చైతన్యానికి మార్గదర్శకుడిగా నిలిచిన పూలే గారి ఆలోచనలు నేటికీ సమాజానికి దీపస్తంభంలాంటివని తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అజయ్ కుమార్, కార్యదర్శి కే రవి జిల్లా కమిటీ సభ్యులు గంగాధర్, రమేష్ రాజ్, చంద్రశేఖర్, అప్పలనాయుడు, శ్రీనివాస్, నజీర్,రవి,రాంబాబు, కళా రాములు, బాల్ సింగ్ ,సత్యనారాయణ, రమేష్, యోగి తదితరులు పాల్గొన్నారు.

## పుష్కల్ అగ్రోటెక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో త్రాగునీటి చలివేంద్రం





**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 11**

నందవరం వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించే లక్ష్యంతో మండల పరిధిలోని ముగతి గ్రామంలోని మంత్రాలయం సర్కిల్ నందు పుష్కల్ అగ్రిటేక్ ఆధ్వర్యంలో త్రాగునీటి చలివేంద్రాని పుస్కాల్ సీనియర్ ఆర్ఎస్ఎమ్ బి.అయ్యస్వామి,ఆర్ఎస్ఎమ్ ఆన్సర్ బాషలు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత కారణంగా ప్రజలు దాహార్తి మరియు డీహైడ్రేషన్ సమస్యలకు గురికాకుండా ఉండేందుకు ఈ చలివేంద్రం ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు తరచూ నీరు తాగుతూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీజీఎమ్ లు జి.రామకృష్ణ,జి.మునిస్వామి,సుభాన్,గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి మెరీబా సంస్థ తరపున 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలం గడివేముల మెరీబా సమస్త లో సభ్యత్వం కలిగిన వ్యక్తి పెసర వాయి గ్రామం చెందిన దెబ్బల పరమేష్ వయస్సు 51 శుక్రవారం అనారోగ్యం కారణము వలన మరణించడం జరిగింది, సంబంధిత గడివేముల సెక్టర్ మెరీబా సంస్థ వారు విషయం తెలుసుకొని మరణించిన వ్యక్తికి మా సంస్థలో ఇప్పటికీ ఈయన ఏడు నెలలుగా మా సంస్థ నందు సభ్యత్వం తీసుకుని ఉన్నాడు మరణ వార్త తెలుసుకున్న సందర్భంగా మా సంస్థ నుండి ఆ కుటుంబానికి 30.000 వేల రూపాయలు ఆర్థిక సహాయం ఆయన భార్య దెబ్బల అంతోనమ్మ కు ఆర్థిక సహాయాన్ని సమస్త వారు అందించడం జరిగింది. మెరిబా సంస్థ వారు మాట్లాడుతూ మా మేరకు సంస్థ నందు సభ్యత్వం తీసుకొని కేవలము ఒక్క నెల పొదుపు చెల్లించిన అతనికి ఏ కారణం చేత అయినా మరణించిన అంత్యక్రియలు కింద తక్షణమే ఆర్థిక సహాయం 30000 రూపాయలు అందించడం జరుగుతుంది. అదేవిధంగా మా సంస్థలో లోన్ తీసుకొని ప్రతి నెల చెల్లిస్తూ వచ్చిన హఠాత్ మరణం జరిగితే ఆ కుటుంబానికి తీసుకున్న రుణము మొత్తం రుణమాఫీ చేసి మరియు ఆ కుటుంబానికి 30,000 ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది, మా సంస్థలో చదువుకున్న విద్యార్థులకు, తర్వాత పెళ్లి కానుక సంబంధించిన మరి కొంతమంది మహిళలకు మా సంస్థనుండి ఆర్థిక భరోసా కొంతవరకు ఉంటుందని తెలపడం జరిగింది .గ్రామంలో ఇంకా ఎవరైనా సభ్యత్వం తీసుకోకుండా ఉంటే ఇలాంటి మంచి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో మధు, సుమిత్రుడు సామన్న పాల్గొన్నారు..

## గాజులపల్లెలో ట్రాఫిక్ తో నిత్యం సతమతం

**మహానంది, పల్లె వెలుగు**





మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో ట్రాఫిక్ తీవ్రత నిత్యకృత్యంగా మారింది. శనివారం సాయంత్రం మెట్టలోని నంద్యాల -గిద్దలూరు ప్రధాన రహదారిలో వాహనాలను ఇష్టాచారంగా ఎక్కడపడితే అక్కడ నిలిపివేయడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఈ రహదారి గుండా నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ ట్రాఫిక్ జామ్ తో ప్రజలు, ప్రయాణికులు రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# సమాజ పరివర్తన కోసం పూలే కృషి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 11:**

సమాజ పరివర్తన కోసం, అభ్యున్నతి కోసం,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే కృషి చేశారని సత్యశోధక సమాజ్ కార్యకర్త డాక్టర్ నాగన్న పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని సంగమేశ్వర సర్కిల్లో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగన్న మాట్లాడుతూ పూలే సమాజ పరివర్తన కోసం పనిచేశారని కుల వివక్ష ఉండకూడదని సోదర భావంతో మెలగాలని సూచించారని పేర్కొన్నారు. బహుజన కులాలన్నీ కలిసి మెలిసి ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారని, కానీ నేడు సంఘాలన్నీ రాజకీయాల కోసం నాయకుల ఆశయాలను తుంగలో తొక్కే విధంగా ప్రవర్తిస్తున్నారని విచారణ వ్యక్తం చేశారు. సమాజంలో 85% బహుజనులు ఉండగా 15% ఉన్న అగ్రకులాల వద్ద అడుక్కునే పరిస్థితి నేడు ఏర్పడిందన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు లబ్బి వెంకటస్వామి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘు రాముడు యాదవ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మన్యం బాలస్వామి మాట్లాడుతూ, పూలే విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడుతూ జ్యోతిరావు పూలే చేసిన సేవలను కొనియాడారు. వారి ఆదర్శాలను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. భారత చైతన్య పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ బీసీ అప్పుడు డిమాండ్ కోసం చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు నాయకులు సంఘీభావం తెలిపారు. బీసీ ప్రధాన డిమాండ్లు అయిన బీసీలకు రక్షణ చట్టం తేవాలని బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని విద్యా ఉద్యోగ రాజకీయ చట్టసభల్లో 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. చట్టసభల్లో 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అమరావతిలో బీసీలకు వెయ్యి ఎకరాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం బీసీవై నేత బీసీ ధర్మదీక్షను విజయవంతం చేయాలని



కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రామకృష్ణ,ప్రచార కార్యదర్శి వెంకటరమణ, యువజన నాయకుడు పట్టణ అధ్యక్షులు లాయర్ నాగేష్, గోగుల తిమ్మయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగోడులో జ్యోతిరావు పూలే జయంతి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 11:**

వెలుగోడు పట్టణంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగోడు పట్టణంలోని వేంపెంట సర్కిల్లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘు రాముడు యాదవ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రఘు రాముడు మాట్లాడుతూ, మహిళా విద్య కొరకు అంటరానితనం నిర్మూలన కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని అన్నారు. వారి ఆదర్శాలను ప్రతి ఒక్కరూ పాటించి ముందుకు తీసుకొని వెళ్లాలని అన్నారు. భారత చైతన్య యోజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడి రామచంద్ర యాదవ్ బీసీ అక్కులు డిమాండ్ కోసం చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్నట్లు ప్రకటించారు. బీసీలకు రక్షణ చట్టం తేవాలని బీసీ కార్పొరేషన్కు నిధులు కేటాయించాలని, విద్యా ఉద్యోగ రాజకీయ చట్టసభల్లో 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అమరావతిలో బీసీ సంక్షేమానికి 1000 ఎకరాలు కేటాయించాలని డిమాండ్ సాధన కోసం బీసీ వై నేత చేపట్టిన బీసీ ధర్మదీక్షకు ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని అభ్యర్థి చేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఏంజిల్స్ పాఠశాల కరస్పాండెంట్ డా. ఎం.ఎఫ్ ఇమ్మానియేల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ సాహెబ్, బీసీ నాయకులు నాగేశ్వరరావు యాదవ్ ఎల్లయ్య యాదవ్ తెలుగు అంకన్న ఏసురత్నం పాల్గొన్నారు. వైయస్సార్ సిపి ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి ఎంపీపీ లాలం రమేష్ మాజీ సర్పంచ్ జైపాల్ జడ్పీ హైస్కూల్లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి



ఘనంగా నివాళులు అర్పించారు. పారిశుద్ధ కార్మికుల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. బండి ఆత్మకూరు మండలంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించారు.

# ఆటో మోటార్ కార్మికులకు హామీలు అమలు చేయాలి





**కర్నూలు బ్యూరో ఏప్రిల్ 11 (పల్లె వెలుగు ):**

మోటార్ వాహనాలకు సాధికారిత బోర్డు ఏర్పాటు చేయాలని, ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఆటో మోటార్ కార్మికులకు హామీలు అమలు చేయాలని ఏపీ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్ డిమాండ్ చేశారు. కర్నూలు నగరంలో సి క్యాంప్ సెంటర్ నందు ప్రభుత్వ డైవర్ అసోసియేషన్ హాల్ నందు సభ నిర్వహించడం జరిగింది. ముందుగా ఐ ఎఫ్ టి యూ కండువా కప్పి 50 మంది కార్మికులను ఆహ్వానించడం జరిగింది. ఈ సభకు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. తిరుపాల్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తలుగా విచ్చేసిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వి.మల్లికార్జున, నగర కార్యదర్శి వెంకటస్వామి, ఐ ఎఫ్ టి యూ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, ఏపీ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ స్త్రీ శక్తీ ఫ్రీ బస్సు వలన 60 శాతానికి పైగా ఆదాయం కోల్పోయిన ఆటో, తుఫాన్ మోటర్ వాహనాలు వంటి డ్రైవర్లకు వాహన మిత్ర సహాయం పెంచాలనీ అన్నారు. పైగా ఐదు ప్రధాన హామీలలో ఒకదానిని ప్రకటిస్తూ మిగిలిన హామీలను విస్మరించడం చంద్రబాబు అతి తెలివికి నిదర్శనమని అన్నారు.గత ప్రభుత్వం అమలు ఇచ్చిన నవరత్నాల పేర్లు మార్చివేసి అమలు చేస్తున్న చంద్రబాబు వాహన మిత్ర పేరును మార్చకుండా అదే పేరుతో అమలు చేయడంలోనే మతలబు ఉందని భావిస్తున్నామన్నారు.వాహన మిత్రలో కేవలం ఓనర్ కమ్ డ్రైవర్ కు మాత్రమే పథకం అమలు జరుగుతుంది. అంతేకాకుండా కేవలం ఆటో, క్యాబ్ ఓనర్ కం డ్రైవర్లకు మాత్రమే అందుతుంది. టిడిపి, జనసేనల ఎన్నికల హామీ ప్రకారం ఓనర్ షిప్ లేకపోయినా ప్రతి డ్రైవర్ కు పథకం అందిస్తామన్నారు.అంతేకాకుండా ఆటో, తుఫాన్, క్యాబ్, లారీ వంటి అన్ని వాహనాల డ్రైవర్లకు ఏడాదికి 15000 రూపాయలు ఇస్తామన్నారు. ఇప్పుడు వాహన మిత్ర పేరు మార్చకుండా పాత దాని ప్రకారం అమలు చేస్తే రాష్ట్రంలోని 15 లక్షల డ్రైవర్లలో సుమారు మూడు లక్షల మంది ఆటో, క్యాబ్ ఓనర్ కమ్ డ్రైవర్లకు మాత్రమే ఈ 15000 రూపాయలు అందిస్తున్నారని అన్నారు. 15000 రూపాయలు పెంచక పోగా డ్రైవర్ల సంఖ్యను భారీగా తగ్గించాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల హామీలలో వాహన మిత్రతో పాటు ప్రధానమైన జీవో నెంబర్ 21 రద్దు, ఆటో మోటార్ కార్మికులకు సాధికారిత బోర్డు, ఇంధన ధరల తగ్గింపు వంటి హామీలు అమలు చేయాలని అన్నారు. జీవో నెంబర్ 21 గత ప్రభుత్వంలోనే తెచ్చినా దానిని ఈ ప్రభుత్వంలోనే భారీ పెనాల్టీలతో విచ్చల విడిగా వేలకు వేల రూపాయిలు కేసులు రాస్తున్నారని గుర్తు చేశారు. డ్రైవర్ల సంక్షేమం కోసం వాహనాల నుండి వసూలు చేస్తున్న లేబర్ సెస్సు ఉండి కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం ఆ నిధులను ప్రభుత్వ ఇతర అవసరాలకు వాడుకోవడం దుర్మార్గం కాదా అని ప్రశ్నిస్తున్నాం అన్నారు. ఇంధన ధరలను తగ్గించడం ద్వారా రవాణా రంగ కార్మికులతో మేలు జరగడంతో పాటు ప్రజలందరికీ నిత్యవసర వస్తువుల ధరలు తగ్గుతాయని ఎన్నికల్లో చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నిస్తున్నాం అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు స్త్రీ శక్తీ ఫ్రీ బస్సు వర్తించకుండా ఉండే విధంగా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్టిఎ అధికారులు వైట్ బోర్డు వాహనాలలు ప్యాసింజర్ని ఎక్కించుకొని ఎల్లో బోర్డు ఉన్న వాహనాలు డ్రైవర్ల కడుపు కొడుతున్నారని దానిపైన అధికారులు స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యూ నగర అధ్యక్షులు సురేష్ నాయక్, ఉపాధ్యక్షులు మల్లికార్జున, కోశాధికారి రవి,జిల్లా నాయకుడు రాజు, పీ డీ ఎస్ యూ రాష్ట్ర నాయకులు రమణ మొదలైన వారు పాల్గొన్నారు.నూతన కమిటీ ఎన్నిక:అధ్యక్షులు గా వంశి, ప్రధాన కార్యదర్శిగా అనిల్, ఉపాధ్యక్షులుగా వలి, సహాయ కార్యదర్శిగా కేశవ్, కోశాధికారిగా రఘురామయ్య తోపాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# పోషణ్ పక్వాడా ద్వారా ఆరోగ్య అవగాహన – కలెక్టర్ రాజకుమారి పిలుపు





**పిల్లల అభివృద్ధిలో తొలి రెండేళ్లు కీలకం - కలెక్టర్.**

**స్క్రీన్ టైమ్ తగ్గించి ఆటలు, పుస్తక పఠనం పెంచాలి.**

**మహిళా, శిశు అభివృద్ధి అధికారులకు ఓరియంటేషన్ ట్రైనింగ్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో ఈ నెల 23వ తేదీ వరకు పోషణ్ పక్వాడా ద్వారా ఆరోగ్య అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మహిళా మరియు శిశు అభివృద్ధి, సాధికారత శాఖలో పనిచేస్తున్న అధికారులకు నిర్వహించిన ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "పోషణ్ పక్వాడా" 8వ ఎడిషన్ కార్యక్రమాన్ని ఈ నెల 23వ తేదీ వరకు సమర్థవంతంగా నిర్వహించి, ప్రజల్లో పోషకాహారం, ఆరోగ్యకరమైన అలవాట్లపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్యాక్ చేసిన జంక్ ఫుడ్ వినియోగం వల్ల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాలు పడుతున్నాయని ఆమె హెచ్చరించారు. అధిక ఉప్పు, సోడియం కలిగిన ఆహారం వల్ల రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, మూత్రపిండ సమస్యలు వచ్చే అవకాశముందని పేర్కొన్నారు. అలాగే జంక్ ఫుడ్ వల్ల ఖాళీ కేలరీలు అధికంగా శరీరంలో చేరి ఊబకాయం, మధుమేహం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. పీచు పదార్థాల లోపం కారణంగా జీర్ణక్రియ సమస్యలు, మలబద్ధకం వంటి ఇబ్బందులు వస్తాయని, సహజమైన పండ్లు, కూరగాయలు, పోషకాహారం తీసుకొనేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అదనపు చక్కెరలు, ప్రిజర్వేటివ్స్ ఉన్న ఆహారం పిల్లల్లో ప్రవర్తనా సమస్యలు, ఏకాగ్రత లోపం, అతి చురుకుదనం వంటి సమస్యలకు దారితీస్తుందని తెలిపారు. మన సంప్రదాయ ఆహారం ఆరోగ్యానికి బలమని, స్థానిక ఆహారపు అలవాట్లను ప్రోత్సహించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పిల్లల అభివృద్ధిలో తొలి రెండేళ్లు అత్యంత కీలకమని, ఈ సమయంలోనే 80 శాతం మెదడు అభివృద్ధి జరుగుతుందని ఆమె వివరించారు. చిన్నారులకు చక్కెర వినియోగాన్ని తగ్గించడం, మొబైల్ ఫోన్లు, టీవీ స్క్రీన్‌లను దూరంగా ఉంచడం అత్యంత అవసరమని చెప్పారు. అధిక స్క్రీన్ టైమ్ వల్ల నిద్రలేమి, కంటి సమస్యలు, మానసిక అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సమతుల్య పోషకాహారం, క్రమబద్ధమైన ఆటలు, కుటుంబంతో గడిపే సమయం కీలకమని పేర్కొన్నారు. ఇంటి లోపల, బయట ఆటలు ఆడేలా ప్రోత్సహించడం ద్వారా శారీరక, సామాజిక నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. అలాగే పుస్తక పఠనం, కథలు చెప్పడం వంటి అలవాట్లు పిల్లల్లో ఊహాశక్తి, సృజనాత్మకతను పెంపొందిస్తాయని, భాషా నైపుణ్యాల అభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు. పెద్దలతో సమయం గడపడం ద్వారా కుటుంబ బంధాలు బలపడటమే కాకుండా సంప్రదాయాలు తదుపరి తరాలకు చేరుతాయని పేర్కొన్నారు. పిల్లల శ్రేయస్సు కోసం ఇప్పటి నుంచే సరైన నిర్ణయాలు తీసుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ అధికారి లీలావతి మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ అధికారి లీలావతి, సిడిపిఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు







**చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం డిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఘనపురం ఉదయ్.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ రాష్ట్ర కార్యదర్శి బాలు అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిసి హాస్టల్ వార్డెన్ హనుమ రెడ్డి, బిసి హాస్టల్ వార్డెన్ రాజశేఖర్, యమునా, సుప్రియ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే చేసిన త్యాగాలను స్మరించుకొని అలాగే కుల నిర్మూలన బాల్య వివాహాలు పేద బడుగు బలహీన వర్గాలకు అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని అలాగే వాళ్ళ చేసినటువంటి కృషిని ఎల్లవేళలా స్మరించుకోవాలని పేద విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండాలని వాళ్లు చేసినటువంటి కృషినే ఈరోజు స్వేచ్ఛగా బతుకుతున్నాము. దీనికి కారణం జ్యోతిరావు పూలే అలాగే సావిత్రిబాయి పూలే కారణం, కావున ఇప్పుడున్న విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని వాళ్లు నడిచినటువంటి అడుగుజాడల్లో నడవాలని జ్యోతిరావు పూలే ఆశయాలను సాధించాలని వారు మాట్లాడడం జరిగింది.

# బీ.సీ.ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి







**రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని డివిజన్ బీ.సీ.ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు అధ్యక్షతన హోటల్ భీమాష్ రిసెప్షన్ హాల్ నందు మహాత్మ జ్యోతిరావు పూలే 200 జయంతి ఉత్సవము ఘనంగా జరుపుకోవడం జరిగింది ముందుగా ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ప్రముఖ పారిశ్రామిక విట్టారమేష్, మరియు బి.సి. నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీ.సీ.నాయకులు మాట్లాడుతూ ఈయన కుల వివక్ష కు వ్యతిరేకంగా పోరాడి మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించిన ఈయన తన భార్య సావిత్రిబాయి పూలేతో కలసి భారతదేశంలో బాలికల కోసం మొదటి పాఠశాల స్థాపించారు. కుల వ్యవస్థ అంటరానితనము లింగ వివక్షకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడారు. మహిళా విద్య, మరియు వెనక బడిన వర్గాల వారి విద్య కోసం గొప్పగా కృషి చేశారు. 1873లో అనగారిన వర్గాల కోసము సత్య శోధక్ సమాజ్ (సత్య అన్వేషకులు మండలి) స్థాపించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకుబడినటువంటి, బీ.సీ. సంఘం జాతీయ కార్యదర్శి, బత్తిన కుబేరనాథ్, మరియు ఉరుకుంద ఈరన్న స్వామి (లక్ష్మీ నరసింహా) డైరెక్టర్ గా నాయి బ్రాహ్మణ సంఘం నందు ఎన్నుకోబడినటువంటి ఎస్. సి.రంగస్వామి ( చిట్టి బాబు ) సన్మానం ఘనంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదోని డివిజన్ వైస్ ప్రెసిడెంట్స్, దేవిశెట్టి ప్రకాష్, ధనపురం శేషన్న,కత్తి హనుమంతరావు, డివిజన్ ఆర్గనైజర్ షేక్ శావలి,తాలూకా అధ్యక్షులు మరియానిచెన్న బసప్ప,తాలూక గౌరవసలహాదారులు, బండారి రాజేశ్వరరావు, కపటి వీరభద్ర, బి రాముడు, నల్లారెడ్డి, బెస్తప్రకాష్, బెస్త దీపక్ కుమార్, పగడాల కిరణ్ కుమార్, దండుఅయ్యాలప్ప, వాల్మీకి నాయకులు బిటి.లక్ష్మన్న, కాళీ, నాయి బ్రాహ్మణ సేవా సంఘం సలహాదారులు అరికేరి మునిస్వామి, పసుపుల శ్రీనివాస్,కందనతి కేశవ్, కల్లుబావి శాంత, నరేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14న ఆదోని జిల్లా సాధన 150వ రోజు దీక్ష సభను విజయవంతం చేద్దాం

**జేఏసీ నాయకులు కోదండ,నాగరాజు, హనుమంతు,సుజ్ఞానమ్మ పిలుపునిచ్చారు.**



**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదోని జిల్లా కోసం 147వ రోజుకు చేరుకున్నది రిలే నిరాహార దీక్షలో కూర్చున్న రామకృష్ణ, గాజుల రామాంజనేయులు, సుభాష్ చంద్రబోస్, పి కుమార్ ఐ ఎఫ్ టి యు, 147 వ రోజు ఇరిలే నిరాహార దీక్షను జేఏసీ నాయకులు వైపి నాగరాజు, బండారి హనుమంతు, సుజ్ఞానమ్మ దీక్షను ప్రారంభించి వారు మాట్లాడుతూ ఆదోని జిల్లా కోసం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష ఏప్రిల్ 14వ తేదీ 150వ రోజుకు చేరుకుంటుంది కావున సర్వమత సామూహిక నిరాహార దీక్ష భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున ఆదోని మరియు ఐదు నియోజకవర్గాల ప్రజలందరూ కలిసి భాగస్వాములై 150 రోజుల మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నామని అన్నారు అందులో భాగంగానే తరతరాలుగా వివక్షతకు గురి అవుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన ఉత్పత్తికి పునాదులైన శ్రమజీవుల పక్షాన బహుజనుల అభ్యున్నతి కోసం అణగారిన ప్రజల హక్కుల కోసం ఉద్యమాలు నడిపిన సామాజిక విప్లవ యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, మాజీ మార్కెట్ చైర్మన్ దేవిశెట్టి ప్రకాష్, క్రిస్టియన్ యూనియన్ అధ్యక్షులు రెవ.జి ఆనంద్ రాజు, మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలే దంపతుల త్యాగనిరతిని కొనియాడుతూ వారి ఆశయాలను ఆయుధాలుగా మలుచుకొని మన ప్రాంత ఆకాంక్ష అయిన ఆదోని జిల్లాగా సాధించుకునేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్ల ముందుకొచ్చి పోరాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేస్తున్నాం అన్ని కులాలు మతాలు తెగలు స్త్రీలు బడుగు బలమైన వర్గాల ఉద్యోగ ఉపాధ్యాయ విద్యార్థి వ్యాపారస్తులు మేధావులందరూ కలిసి ఆదోని జిల్లా ఉద్యమంలో కలిసికట్టుగా చేయి చేయి కలిపి అడుగులో అడుగు వేసి ప్రజా ఉద్యమ శక్తితో ఆదోని జిల్లాను సాధించుకుందాం అని అన్నారు ఈ కార్యక్రమంలో, ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు దాసరి గోవిందు, గుమ్మల బాలస్వామి, దాసరి నరేష్, ఎస్ బాలన్న, పిఎస్ వీరేష్, మాదాసు జగన్, బండారి గిడ్డయ్య, హెబ్బటం రాజు, జిఎస్ దత్తు,యం శాంతరాజు, వీరాంజి, మఠం వీరభద్రప్ప, గంగపుత్ర సంఘం నాయకులు బెస్త ప్రకాష్, బెస్త దీపక్, గోల్డ్ శీన, సాంబగల్ బాలరాజు,మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతకే తొలి ప్రాధాన్యత : కమిషనర్ పి.విశ్వనాథ్

**ఇంటింటి చెత్త సేకరణకు 20 వాహనాల ప్రారంభం**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



స్వచ్ఛతకే తొలి ప్రాధాన్యత ఇస్తూ నగరంలో 100 శాతం ఇంటింటి చెత్త సేకరణను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శనివారం ఎన్‌ఆర్ పేటలోని నగరపాలక కార్యాలయం వద్ద స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మంజూరు చేసిన చెత్త సేకరణ వాహనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో చెత్త సేకరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా మొత్తం 91 ఆటోలు మంజూరు చేయబడినట్లు తెలిపారు. అందులో భాగంగా తొలి విడతలో 20 వాహనాలను వినియోగంలోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. నగర ప్రజలు స్వచ్ఛతకు సహకరించాలని, ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి శానిటేషన్ మైక్రో పాకెట్ పరిధిలో సిబ్బంది వివరాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గార్బేజ్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణను కట్టుదిట్టం చేసినట్లు వెల్లడించారు. రహదారులు, డ్రైనేజీ కాలువల్లో చెత్త వేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, డిఈఈ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# చమురు నిక్షేపాల కోసం అన్వేషణ



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 11:**

బండి ఆత్మకూరు మండలంలోని చమురు నిక్షేపాలు ఉన్నాయని జోరుగా చర్చలు జరుగుతూ ఉన్నాయి. ఇందుకు సంబంధించి కొన్ని కంపెనీలు డ్రిల్లింగ్ తవ్వకాలను చేపడుతూ ఉండటంతో నిజంగా ఈ ప్రాంతంలో నిక్షేపాలు ఉన్నాయేమో అని పలువురు చర్చించుకుంటున్నారు. ఓఎన్జిసి సంస్థ ప్రతినిధులు గత రెండు రోజుల నుండి బండి ఆత్మకూరు మండలంలో డ్రిల్లింగ్ల ద్వారా త్రవ్వకాలను చేపడుతూ ఉన్నారు. శాటిలైట్ ద్వారా ఎన్నిక చేయబడిన ప్రాంతాలలో బోర్లను వేస్తూ చమురు నిక్షేపాల కొరకు అన్వేషిస్తున్నారు. గుర్తింపబడిన ప్రాంతాలలో వందల అడుగుల లోతులలో బోర్లు వేసి పరికరాల సహాయంతో తరంగాల ద్వారా నిక్షేపాల జాడను గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నారు. బండి ఆత్మకూరు గ్రామానికి సమీపంలో ఉన్న కర్నూలు కడప కాలువ వారధి సమీపంలో ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ బృందం ఇంధన గ్యాస్ నిక్షేపాల కోసం వేట ప్రారంభించారు. శాటిలైట్ ఇమేజ్ ల ఆధారంగా కొద్ది రోజుల నుండి సర్వే నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే బోర్లు వేస్తూ ఆయన ఇంధన నిక్షేపాల కోసం అన్వేషిస్తున్నామని కంపెనీ ప్రతినిధి పి ఆర్వో వాసంశెట్టి నూకరాజు శనివారం నాడు విలేకరులకు తెలిపారు.

# ఆస్పరి మండలం దాహార్తి తీరేదెప్పుడు

**స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలైనా తాగునీటి సమస్య సిగ్గుచేటు.**

**నూర్ అహ్మద్ రాష్ట్ర కార్యదర్శి**



ఆస్పరి మండలం దాహార్తి తీరేదెప్పుడు. ఇద్దరు మంత్రులుగా అయినా కూడా ఆలూరు నియోజకవర్గం మంచి నీటి సమస్య తీర్చకపోవడం శోచనీయం-నూర్ అహ్మద్ ఎంహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇద్దరు మంత్రులుగా అయినా కూడా ఆలూరు నియోజకవర్గం మంచి నీటి సమస్య తీర్చకపోవడం శోచనీయం-నూర్ అహ్మద్ ఎంహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆస్పరి మండలంలో పదివేల జనాభా ఉన్న ఆస్పరి మండల కేంద్రం తో పాటుగా గ్రామాల్లో మూడు వారాలకు ఒకసారి మంచి నీరు సరఫరా చేయడం అత్యంత బాధాకరం అని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి ఎ. నూర్ అహ్మద్ పేర్కొన్నారు. ఆస్పరి తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం, నాయకులు మరియు అధికారులు కలిసి కృషి చేయాలని కోరారు. తాగునీటి సమస్య తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ముఖ్యంగా మహిళలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని నూర్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పరి తాగు నీటి సమస్య పరిష్కారానికి పదికోన రిజర్వాయర్ లేదా హంద్రీ నీవా కాల్వ నీటిని ఆస్పరి గ్రామానికి తరలించాలని, ఆస్పరికి దగ్గరలో ఒక సమ్మర్ స్టోరేజ్ చెరువును నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత వేసవిలో యుద్ధప్రాతిపదికన ఆస్పరికి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులను కోరారు. అలాగే ఆలూరు నియోజకవర్గం నుంచి గత ఇరవై సంవత్సరాలలో ఇద్దరు నాయకులు మంత్రులుగా పని చేసినా నియోజకవర్గంలో కనీస సౌకర్యాలు, తాగునీరు అందించడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా నాయకులు ప్రభుత్వం ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి, మంచినీటి సమస్య పరిష్కారానికై దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఆస్పరి తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని మరొక్కసారి ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో యం హెచ్ పి యస్ రాష్ట్ర కార్యదర్శి ఎ. నూర్ అహ్మద్ నాయకులు నాడంగ్ షకీల్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్కే అడ్డు జన్మదిన వేడుకలు

**10, ఏప్రిల్ (పల్లె వెలుగు):**




మంత్రి దామోదర రాజనరసింహ గారి పర్సనల్ వీడియో క్రియేటర్ ఎస్కే అడ్డు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తన స్నేహితులతో కలిసి సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో అన్నదానం నిర్వహించారు. జన్మదినం సందర్భంగా తనపై చూపిన ప్రేమాభిమానాలకు ఎస్కే అడ్డు కృతజ్ఞతలు తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనరసింహ గారు, త్రిష దామోదర్ గారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

# మహానుభావుడు మహనీయుడు జ్యోతిబా పూలే







**జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్న మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి.**

**ఆదోని (పల్లె వెలుగు):**

జ్యోతిరావు పూలే భారతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి. ఆయన సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. విద్య ద్వారా సమాజాన్ని మార్చవచ్చని విశ్వసించిన పూలే, అణగారిన వర్గాలకు విద్య అందించేందుకు ఎన్నో పాఠశాలలు స్థాపించారు. ప్రత్యేకంగా బాలికల విద్యపై ఆయన చూపిన శ్రద్ధ అనన్యసామాన్యం. ఆ కాలంలో మహిళలకు విద్య అందించడం ఒక పెద్ద సవాలు అయినప్పటికీ, ఆయన దాన్ని సాహసంగా ముందుకు తీసుకెళ్లారు. సమాజంలో ఉన్న అజ్ఞానం, మూఢనమ్మకాలపై పోరాడుతూ, సమాన హక్కుల కోసం నిరంతరం కృషి చేశారు. ఈ జయంతి సందర్భంగా మనమంతా ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టుకుంటూ, సమానత్వం, న్యాయం, విద్యకు ప్రాధాన్యత ఇస్తేనే నిజమైన నివాళి అర్పించినవారమవుతాం" అని వై సాయి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జ్యోతిరావు పూలే ఘనంగా నివాళులు అర్పించారు.

# పాండురంగని అనుగ్రహం కొరకు పండుగ వేడుకలు







**దొర్నిపాడు ఏప్రిల్ 11 పల్లె వెలుగు న్యూస్**

దొర్నిపాడు మండలంలోని రామ చంద్రాపురంగ్రామంలో శ్రీరామనవమి పండుగ అనంతరము 16 రోజుల పండుగ జరుపుకోవడం గ్రామ ప్రజల ఆనువాయితీ అందులో భాగంగా శనివారం గ్రామ ప్రజలందరూ సీతారాముల దేవాలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి దేవుని అనుగ్రహం కోరుకున్నారు ఈ పండుగ గ్రామ ప్రజలు పెద్దలు సహకారంతో పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటారు, ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్దలు మాట్లాడుతూ శనివారం గ్రామంలో ప్రతి ఒక్కరూ గంగా స్నానంచేసి అందరి దేవతలను ఆహ్వానం పలికి గ్రామము సుభిక్షంగా పాడిపంటలతో ఉండాలని ఆ పాండురంగ దేవుడిని కోరుకుంటామన్నారు, శనివారం రాత్రి కోలాటంవరసలు, కృష్ణ లీలలు, జండా వరుసలు నరసింహస్వామి దండకం,ఆదివారం ఉదయం నాలుగు గంటలకు హిందూ సనాతన సంప్రదాయాలను పాటించాలని గురువు ఆదేశం మేరకు ఉపవాసముండి కంకణ దారణ చేసుకొని అగ్నిగుండ ప్రవేశం చేస్తామన్నారు, గుండ ప్రవేశం చేస్తే కోరిన కోరికలు నెరవేరుతాయిని మా నమ్మకం అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# మహనీయుడు జ్యోతిబా పూలే జయంతి వేడుకలు







**తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఆదోని నియోజకవర్గంలో టిడిపి ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు,199వ జయంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే ఘనంగా నివాళి అందించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, మరియు యువ నాయకులు భూపాల్ చౌదరి ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమాపతి నాయుడు మాట్లాడుతూ మహనీయుడు జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సంఘ సంస్కర్త. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యా విస్తరణకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. మహిళల విద్యకు, దళితుల హక్కులకు బాటలు వేసిన మహోన్నత నాయకుడు పూలే. ఆయన చూపించిన మార్గంలోనే మనం నడుస్తూ సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పడానికి కృషి చేయాలి. జ్యోతిబా పూలే ఆశయాలు మనకు ఎప్పటికీ ప్రేరణగా నిలుస్తాయి. ఆయన జయంతి సందర్భంగా ఆయనకు మన ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన కలల సమాజ నిర్మాణానికి మనమందరం కట్టుబడి ఉండాలి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బత్తిని కుబేర్నాథ్, ఉరుకుంద డైరెక్టర్ రంగస్వామి, నాయకులు కర్నూలు పార్లమెంట్ టిడిపి వైస్ ప్రెసిడెంట్ రంగన్న, ఆదోని మండల అధ్యక్షులు శివప్ప, ఆదోని పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప, క్లస్టర్ లక్ష్మీనారాయణ, క్లస్టర్ అంజి, ఆదోని మండల ప్రధాన కార్యదర్శి రంగన్న, ఎక్స్ కౌన్సిలర్ బాలాజీ, సిద్ధ, సంజీవ్, అయ్యన్న, అల్తాఫ్,కర్నూల్ పార్లమెంట్ టిడిపి కార్యదర్శి వీరేష్, శాదిక బేగం, శివ, గిడ్డయ్య, వెంకటేష్, వీర, జీవన్, నాగరాజ్, సాదేశ్, ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

# వట్టిపల్లి పోలీస్ స్టేషన్ రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

**వట్పల్లి ఏప్రిల్ 11 (పల్లె వెలుగు):**

సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై లవ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రోడ్డు భద్రతపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు హాజరై చురుకుగా పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల మద్యం సేవించి వాహనం నడపడంగురించి, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరాన్ని ఎస్సై వివరించారు. హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వేగ నియంత్రణ పాటించాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంచితేనే ప్రమాదాలను తగ్గించగలమని తెలిపారు. కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగి, హాజరైన వారంతా ఈ అవగాహనను గ్రామాల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.



# ఏబీఎన్ సంస్థల అధినేత రాధాకృష్ణపై ఆళ్లగడ్డ అర్బన్ స్టేషన్ లో పిర్యాదు







**ఏబీఎన్ రాధాకృష్ణ మహిళలు కించపరిచి మాట్లాడడం దురదృష్టకరం మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి**

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 11 పల్లె వెలుగు**

ఈ నెల 4వ తేదీన ఎబిఎన్ లో ప్రసారమైన కార్యక్రమంలో మహిళలను కించపరిచే విధంగా ఆ సంస్థ అదినేత రాధాకృష్ణ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి, ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీదేవి, మాజీ కౌన్సిలర్ నాగేశ్వరమ్మ మాజీ కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, సింగం వెంకటేశ్వర్ రెడ్డి, అంబటి మహేశ్వర్ రెడ్డి, మాదం చెన్నయ్య, నాగిరెడ్డి పల్లె శంకర్ రెడ్డి యాదవాడ నరసింహారెడ్డి, డాక్టర్ సురేంద్ర నాథ్ రెడ్డి మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు టి వినోద్ కుమార్ ,వైకాపా నాయకులు, కార్యకర్తలు శనివారం ఆళ్లగడ్డ అర్బన్ పోలీస్ స్టేషన్ లో అర్బన్ సీఐ యుగంధర్ కు రాధాకృష్ణ పై ఫిర్యాదు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి మాట్లాడుతూ మహిళలను కించపరిచే విధంగా ఎ బి ఎన్ అదినేత రాదాకృష్ణ వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం అన్నారు. రాదాకృష్ణ వెంటనే మహిళలకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను కించపరిచి మాట్లాడడం మహిళలందరినీ అవమానపరచడమేనని ఆయన అన్నారు.

# షరీఫ్ నగర్‌లో ఘనంగా మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి






**పూలే ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి: ఓబీసీ మోర్చా జిల్లా కన్వీనర్ పి. నాగేంద్రుడు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

పాణ్యం నియోజకవర్గ పరిధిలోని షరీఫ్ నగర్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఓబీసీ మోర్చా కన్వీనర్ పి. నాగేంద్రుడు ముఖ్య అతిథిగా పాల్గొని, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్ చేసి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే: ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పి. నాగేంద్రుడు ఉద్వేగభరితంగా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ.. "భారతదేశంలో సామాజిక విప్లవానికి నాంది పలికిన మహనీయుడు జ్యోతిరావు పూలే. కుల వివక్ష లేని సమాజం కోసం, మహిళా విద్య కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిది. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్నే ధారపోసిన ధన్యజీవి ఆయన" అని కొనియాడారు. ప్రసంగంలోని ముఖ్యాంశాలు: విద్యతోనే విముక్తి: "విద్య అనేది కేవలం కొందరి సొత్తు కాకూడదని, సమాజంలోని అట్టడుగు వర్గాలకు కూడా చదువు అందాలని నాడే గొంతెత్తిన విజేత పూలే. ఆయన చూపిన బాటలోనే నేడు ఓబీసీ వర్గాలు చైతన్యవంతం కావాలి." సమాజ సేవలో భాగస్వామ్యం: "మహాత్మా పూలే ఆశయాలను కేవలం మాటలకు పరిమితం చేయకుండా, ప్రతి ఒక్కరూ వారి జీవితాల్లో ఆచరించాలి. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఓబీసీ మోర్చా ఎల్లప్పుడూ అండగా ఉంటుంది." ఈ కార్యక్రమంలో నాగేంద్రుడు ప్రసంగం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. పూలే బాటలో నడిచి బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నాయకులు, షరీఫ్ నగర్ ప్రముఖులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు





**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 11 (పల్లె వెలుగు ):**

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నంద్యాల బస్ స్టేషన్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి రజియా సుల్తానా ఆధ్వర్యంలో , నంద్యాల డిపో మేనేజర్ మాధవి లత అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. భారతదేశం తొలి ఉద్యమకారుడు, సామాజిక విప్లవ జ్యోతి, అంటురానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని నేడు దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలతో ఘనమైన నివాళి అర్పించారు . ఈ సందర్భంగా రజియా సుల్తానా మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే భారత దేశపు గొప్ప సంఘసంస్కర్త, తత్వవేత్త, రచయిత, విద్యావేత్త, సామాజిక విప్లవ జ్యోతి అంటూ కొనియాడారు మహాత్మ జ్యోతిరావు పూలే 1827 మహారాష్ట్రలో జన్మించారు మహాత్మా జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి మహిళా విద్య కోసం బాలికల కోసం 1848లో పాఠశాలను స్థాపించారు. భార్యాభర్తలిద్దరూ 1873లో సత్యశోధక సమాజ్ స్థాపించి బడుగు బలహీన వర్గాల కోసం మహిళల కోసం ప్రజల కోసం సమాన హక్కుల కోసం విద్య కోసం తమ సంపదను తమ జీవితాలను అంకితం చేసిన గొప్ప సంస్కర్త అని వారికి ఇష్టమైన విద్య, సమాజ సేవకు అందరు కూడా ఆదర్శంగా తీసుకుని ఆచరణ దిశగా దేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయికి చాటి చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా మాధవి లత మాట్లాడుతూ బాలికల విద్య కోసం వితంతువుల పునర్వివాహ కోసం మహిళ సాధికారత కోసం చేసిన సేవ మహోన్నతమైనదని కొనియాడారు. ఈ సందర్భంగా రజియా సుల్తానా చేతుల మీదుగా బస్ స్టేషన్ లోని ప్రయాణికులకు మరియు డిపో ఉద్యోగస్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడమైనది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ట్రాఫిక్ సిబ్బంది, గ్యారేజ్ సిబ్బంది ,సెక్యూరిటీ సిబ్బంది ,ఆఫీస్ సిబ్బంది అందరూ పాల్గొని ఆ మహాత్మునికి ఘన నివాళి అర్పించడమైనది.

## కొలిమిగుండ్లలో గ్రామ అభివృద్ధిని కొనసాగించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



**కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :-**

కొలిమిగుండ్ల మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో, స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచే సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభించిన బీసీ జనార్దన్ రెడ్డి ఈరోజు కొలిమిగుండ్ల మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలిమిగుండ్ల స్థానిక హైస్కూల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై, అభివృద్ధి పనుల ప్రాముఖ్యతను వివరించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడితేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా సీసీ రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఇటీవల పూర్తిచేసిన సీసీ రోడ్ల వల్ల వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని, విద్యార్థులు, రైతులు, సాధారణ ప్రజలు సులభంగా ప్రయాణించగలరని అన్నారు. ప్రభుత్వం గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, మండల సెక్రెటరీ రామేశ్వర్ రెడ్డి, వి ఆర్ లక్ష్మిరెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభివృద్ధి పనులు కొనసాగాలని స్థానిక ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## ప్రతి గ్రామాన బిజెపి పార్టీ అభివృద్ధే లక్ష్యం




**కోసిగి, ఏప్రిల్ -10 (పల్లెవెలుగు):**

ప్రతి గ్రామాన బిజెపి పార్టీ అభివృద్ధి లక్ష్యంగా ప్రతి కార్యకర్త , నాయకుడు పని చేయాలని బిజెపి మండల అధ్యక్షులు జడ్లయ్య గారి ఈరన్న అన్నారు. శనివారం గ్రామంలోని బిజెపి పార్టీ కార్యాలయం మరియు చింతకుంట గ్రామాల్లో బిజెపి పార్టీ జెండాను సుప్రీంకోర్టు న్యాయవాది , బిజెపి సీనియర్ నాయకులు పురుషోత్తం రెడ్డి ఆదేశాల మేరకు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1980 ఏప్రిల్ (6) ఆరవ తేదీ బిజెపి పార్టీ స్థాపించబడిన దని నేటికి 46 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ఎందరో మహానీయుల త్యాగ ఫలితమే ఈరోజు దేశంలో ప్రతి గ్రామీణ బిజెపి జెండా ఎగురుతుందన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , అమిత్ షా ల ఆధ్వర్యంలో ప్రతి గ్రామాన కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తమ్మారెడ్డి, మారెన్న, వెంకటరెడ్డి, శ్రీనివాస చారి, వడ్ల శ్రీనివాసచారి, వీరేష్, నాగరాజు, రమేష్ , దేవేంద్ర, దాసప్ప, నరసింహులు, రామప్ప, శీను, చింతకుంట. ఈరన్న, హంపమ్మ, తాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోడేరులో మహాత్మా జ్యోతిబా ఫులేకు మంత్రి జూపల్లి నివాళి

**కొల్లాపూర్, ఏప్రిల్ 11 (పల్లె వెలుగు ):**



మహాత్మా జ్యోతిబా ఫులే జయంతి వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రంలో ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించిన మంత్రి, సమాజంలోని అట్టడుగు వర్గాల కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. జ్యోతిబా ఫులే తన జీవితమంతా వెనుకబడిన తరగతులు మరియు మహిళల విద్యాభివృద్ధి కోసం అంకితం చేశారని, ఆయన వేసిన పునాదులే నేడు సమాజంలో కనిపిస్తున్న అభ్యుదయానికి కారణమని మంత్రి కొనియాడారు. సమాజంలో వేళ్లూనుకున్న అంటరానితనం, అస్పృశ్యత మరియు కులవివక్ష వంటి సామాజిక రుగ్మతలను తొలగించేందుకు పూలే అలుపెరగని పోరాటం చేశారని జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

## బనగానపల్లె సిపిఐ కార్యాలయం వద్ద ఏఐకేఎస్ జెండావిష్కరణ



కొలిమిగుండ్ల విలేకరి ( పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :-

రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే భాస్కర్ అధ్యక్షతన జెండా ఆవిష్కరణ చేసిన రైతు సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ హాజరైన రైతు సంఘం నాయకులు రైతులు మహిళా సమాఖ్య నాయకురాల్లు జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు మాట్లాడుతూ రైతు సంఘం ఆవిర్భవించి నేటికి 90 సంవత్సరాలు పూర్తయింది 1936 ఏప్రిల్ 11న అఖిల భారత కిసాన్ సభ రైతు సంక్షేమం కోసం రైతు ఎదుర్కొంటున్న సమస్యల కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వహించింది బ్రిటిష్ కాలం నాటి నుండి అధిక పన్నుల రద్దు కోసం జమీందారీ వ్యవస్థ రద్దు కోసం స్వాతంత్ర అనంతరం పేద రైతులకు భూములు పంచడంలోనూ కీలక పాత్ర వహించింది ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ధరల స్థిరీకరణ నిధి నూతన కవులు రైతు చట్టం పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం అరటి రైతుల సంక్షేమం కోసం రైతులకు పదివేల రూపాయలు పెన్షన్ ఇప్పించడం కోసం రైతులకు పంటల భీమా వర్తింపజేయాలనే దానికోసం రైతు బాగుంటేనే దేశం బాగుంటుందనే సంకల్పంతో రైతు అభ్యున్నతే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ భవిష్యత్తు పోరాటాలను కొనసాగిస్తూ ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు సిపిఐ మండల సమితి సభ్యులు శివ నాగయ్య ఖాదర్ సుబ్బయ్య సిపిఐ అవుకు కార్యదర్శి నాగాంజనేయులు కొలిమిగుండ్ల కార్యదర్శి సూర్యనారాయణ రైతు సంఘం నాయకులు పెద్దయ్య వేణు కమ్మగిరి కొల్లాయి స్వామి మహిళా సమాఖ్య మండల అధ్యక్ష కార్యదర్శులు ఎల్లేశ్వరమ్మ స్వరూప గంగన్న కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే జన్మదిన వేడుకలు

**మహాత్మ జ్యోతిబాపూలే జీవితం అందరికి ఆదర్శం.**

**- ప్రిన్సిపాల్ మర్యాదాస్**



పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి (ఏప్రిల్ 11)

బేతంచెర్ల మండలం గోరుమానుకొండ మోడల్ స్కూల్ నందు మహాత్మ జ్యోతిబాపూలే జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులు పూలమాలలతో మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాలను అలంకరించి వారిని సన్మానించి, స్మరించుకోవడం జరిగింది. జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని గతంలో ఇదే స్కూల్లో పనిచేసి పి.జి.టి ఇంగ్లీష్ టీచర్ పదోన్నతి మీద బదిలీ అయినా నిరీక్షణ గారు పాఠశాల కొరకు కూల్ అండ్ హాట్ వాటర్ ని ఇచ్చే ఇన్సెలేటర్ ను బహుమతిగా పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ టీ. మర్యాదస్ మాట్లాడుతూ... మహాత్మ జ్యోతిబాపూలే మరియు సావిత్రిబాయి పూలే భారతదేశంలో విద్యావ్యాప్తి కొరకు ఎంతగానో కృషి చేశారని దేశనలుమూలల ఉన్నటువంటి అన్ని అసమానతలను అంతం చేసి సమానత్వాన్ని సాధించాలని భావించి తాము నమ్ముకున్న సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం తమ జీవితాలను త్యాగం చేశారని తెలియజేశారు. అంతేగాక అసమానతలు అనేక రూపాలలో ఉంటాయని ముఖ్యంగా కులం ,మతం, ప్రాంతం, భాష ,రంగు, రూపం, స్త్రీ, పురుష, ధనిక, పేద, అంగవైకల్యం , మొదలగు అనేక అంశాలలో వివిధ రూపాలలో ఉన్న అసమానత్వాన్ని అంతమొందించాలని జ్యోతిబాపూలే కలలు కనే వారని, ప్రతి విద్యార్థి తమ జీవితంలో ఒక్కసారి అయినా మహాత్మ జ్యోతిబాపూలే మరియు సావిత్రిబాయి పూలే మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జీవిత చరిత్రలను అధ్యయనం చేసి భవిష్యత్తులో తమ పట్ల ఎదురయ్యేటువంటి ప్రతి వివక్షత నుంచి తమను తమను తాను కాపాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వర్ణలత, డి.వెంకటలక్ష్మి, మల్లేశ్వరి, జయమ్మ, చిన్న రంగమ్మ, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాంకో సిమెంట్ కాలుష్య బాధితులను ఆదుకోవాలి

**మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో సిపిఐ బృందం చర్చలు**

**సమస్యల పరిష్కారానికి మూడు రోజుల గడువు కోరిన మంత్రి**

కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :-



కొలిమిగుండ్ల మండలంలోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వెదజల్లుతున్న కాలుష్యం వల్ల నష్టపోయిన రైతులకు తక్షణమే న్యాయం చేయాలని సిపిఐ రాష్ట్ర, జిల్లా ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం బనగానపల్లెలోని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి. కే రామాంజనేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. ప్రతినిధి బృందంఆయనను కలిసి రైతుల గోడును వివరించారు. గత కొన్నేళ్లుగా ఫ్యాక్టరీ కాలుష్యం కారణంగా వందలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీనిపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో కొంతకాలంగా ఆందోళనలు సాగుతున్నాయి. ఈ క్రమంలో ఈనెల 10న ఫ్యాక్టరీ ముట్టడికి పిలుపునివ్వగా, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ జోక్యం చేసుకున్నారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకుందామని ఎస్పీ సూచించడంతో ముట్టడి కార్యక్రమాన్ని వాయిదా వేసి, నేడు మంత్రిని కలవడం జరిగింది. కొలిమి గుండ్ల మండలంలోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల నష్టపోయినరైతుల సమస్యలను సావధానంగా విన్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సానుకూలంగా స్పందించారని రైతులకు నష్టపరిహారం అందించే విషయమై ఫ్యాక్టరీ యాజమాన్యం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, ఆర్డీఓ, కలెక్టర్‌తో చర్చించి, రెండు మూడు రోజుల్లో తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి తమకు మూడు రోజుల గడువు కావాలని ఆయన కోరారు.అనంతరం,బనగానపల్లెలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కే. రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడారు. కొలిమిగుండ్ల మండలంలోని 18 గ్రామాల రైతులు ఈ కాలుష్యం వల్ల బతుకుదెరువు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి ఇచ్చిన హామీ మేరకు రైతులకు న్యాయం జరగకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశములో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. సుంకయ్య, కే. భాస్కర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ. సుబ్బారెడ్డి, మండల కార్యదర్శి శివయ్య, సీనియర్ నాయకులు సంజీవులు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏఐకేఎస్ 90 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించిన రైతు సంఘం నాయకులు

**స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి..**

**రైతులను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పై పోరాటాలకు సిద్ధం కండి.. ఏఐకేఎస్**

కోసిగి, ఏప్రిల్ - 10 (పల్లెవెలుగు):



మండలం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ 90వ ఆవిర్భావ దినోత్సవం స్థానిక సిపిఐ కార్యాలయం నందు రైతు సంఘం మండల కార్యదర్శి తాయన్న అధ్యక్షతన గౌరవ అధ్యక్షులు ముఖన్న,వెంకటేష్ చేతుల మీదుగా పథక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ మండల కార్యదర్శి గోపాల్ ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి యం.రాజు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ పాల్గొని వారు మాట్లాడుతూ మన దేశాన్ని 200 సంవత్సరాలు పాలించిన బ్రిటిష్ కాలంలో రైతులు, గ్రామీణ పేదలు తీవ్రమైన దోపిడీకి గురయ్యారు. ఈ పరిస్థితులకు నిరసనగా 1936 ఏప్రిల్ 11 న ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో అఖిల భారత కిసాన్ సభ స్థాపించారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. స్వామి సహజానంద సరస్వతి తొలి అధ్యక్షుడిగా, రైతు నాయకుడు ప్రొఫెసర్ ఎన్.జి. రంగా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. రైతుల పక్షాన పోరాటాలు నిర్వహించారు ఇప్పుడు అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేస్తున్నాయని వారు మండిపడ్డారు. రైతులకు ఇచ్చిన హామీలు హామీలకే పరిమితమయ్యారు. కనీస మద్దతు ధర, సాగునీటి ప్రాజెక్టులు, పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తూ రైతు ఆత్మహత్యలకు కారకులవుతున్నారు. కార్పొరేట్ కంపెనీలకు బడా వ్యాపారులకు మాత్రం బ్యాంకులలో రుణాలు మాఫీ చేస్తూన్నారు కానీ చిన్న, సన్నకారు రైతులకు. పండించిన పంటలకు సరైన గిట్టుబాట ధరలు, కనీస బ్యాంకులలో రుణమాఫీ చేయడం లేదని మండిపడ్డారు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు ప్రస్తుత పరిస్థితుల్లో రైతుల హక్కులను రక్షించుకోవాలంటే ఐక్యంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని వారన్నారు రైతులు భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రైతు, ప్రజా సంఘ నాయకులు డి,హెచ్,పి,ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఓంకార్ స్వామి, వీరేశ్, ఉలిగప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఐ కె ఎస్ )అల్ ఇండియా కిసాన్ సభ 90వ ఆవిర్భావ దినోత్సవం

బేతంచెర్ల ఏప్రిల్ 11 (పల్లెవెలుగు ):--

ఆల్ ఇండియా కిసాన్ సభ ( ఎఐకెఎస్) 90వ సంవత్సర ఆవిర్భావ దినంను దేశవ్యాప్తంగా 434 జిల్లాల్లో విస్తరించిన ఎఐకెఎస్ 75 వేలకు పైగా గ్రామ యూనిట్లలో ఏప్రిల్ 11శనివారం ఎర్రజెండా ఎగురవేయబడింది. అందులో భాగంగా నంద్యాల జిల్లా బేతంచెర్ల మండల సెంటర్ నందు, సీఐటీయు కార్యాలయం దగ్గర రైతు సంఘం జిల్లా ఉపాధక్షులు వి. సుబ్బరాయుడు ఎ ఐ కె ఎస్ జెండాను ఎగురావేశారు. మండల అధ్యక్షులు సిహెచ్. మద్దిలేటీ స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ్రాజ్యవాదం, సామంతవాదం, క్యాపిటలిజం, నూతన వలసవాదం మరియు అన్ని రకాల ఆర్థిక దోపిడీ, సామాజిక అణచి వేతలపై పోరాడుతున్న భారతదేశంలోని అతిపెద్ద మరియు శక్తివంతమైన రైతు సంస్థ యొక్క గొప్ప వారసత్వాన్ని స్మరించుకున్నారు.ఎఐకెఎస్ యొక్క ప్రయాణం స్వతంత్ర భారతదేశం పుట్టుకకు ముందే ప్రారంభమైంది. దేశ స్వాతంత్ర్య పోరాటంలో తన విశిష్ట పాత్రతో మొదలైన ఈ సంస్థ, 1936 ఏప్రిల్ 11న లక్నోలో జరిగిన తన మొదటి జాతీయ సదస్సులో జమీందారీ వ్యవస్థ నిర్మూలన మరియు "దున్నేవారికే భూమి" అనే డిమాండ్‌ను ముందుకు తెచ్చిన తొలి ఆల్ ఇండియా సంస్థగా నిలిచింది. వివిధ ప్రావిన్షియల్ కిసాన్ సభలు చేపట్టిన నిరంతర పోరాటాల వల్లే జాతీయ ఉద్యమానికి జీవం లభించింది. బ్రిటిష్ పాలకులు మరియు జమీందారుల తీవ్ర అణచివేతల కారణంగా, వేలాది మంది రైతులు ఈ పోరాటాల్లో ప్రాణత్యాగం చేశారు.అప్పటి ఆంధ్రప్రదేశ్‌లో నిజాం వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం, బెంగాల్‌లో టేభాగా ఉద్యమం,కేరళలో పున్నప్రా-వయలార్ మరియు ఉత్తర మలబార్ పోరాటాలు, త్రిపురలో గణముక్తి పరిషత్ పోరాటం, పంజాబ్‌లో ముజారా కౌలు రైతుల పోరాటం, అస్సాంలో సుర్మా లోయ ఉద్యమం, బీహార్‌లో బకాశ్త్ భూమి పోరాటం, కాశ్మీర్‌లో రైతుల పోరాటాలు, రాజస్థాన్‌లో శేఖావాటి రైతు ఉద్యమం, మహారాష్ట్రలో వార్లీ ఆదివాసీ తిరుగుబాటు మరియు సతారా సమాంతర ప్రభుత్వం వంటి అనేక తీవ్రమైన పోరాటాలను కిసాన్ ఉద్యమం మరియుఎఐ కెఎస్ స్వాతంత్ర్యానికి ముందు కాలంలో నిర్వహించాయి. ఈ పోరాటాల విజయాల వల్ల, శతాబ్దాలుగా నిర్లక్ష్యం మరియు దోపిడీకి గురైన, భారత రైతులు శక్తివంతమైన రాజకీయ శక్తిగా ఎదిగారు. మరియు వారి ప్రయోజనాలను స్వతంత్ర భారత దేశంలోని ప్రభుత్వాలు పరిగణనలోకి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవలి కాలంలో, 2020-21లో ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన ఒక సంవత్సర కాలం పాటు సాగిన చారిత్రాత్మక రైతు ఉద్యమంలో ఎఐకెఎస్ కీలక పాత్ర పోషించింది. ఈ ఉద్యమం చివరకు మూడు నల్ల రైతు చట్టాల రద్దుకు దారితీసింది. ఈ ఉద్యమం ద్వారా సమ్యుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె



ఎం) ఏర్పాటు ద్వారా, అనేక రైతు సంఘాల మధ్య శక్తివంతమైన ఐక్యత ఏర్పడింది. ఇటీవలి సంవత్సరాల్లో, రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, బీహార్ మరియు కేరళ, పశ్చిమ బెంగాల్, త్రిపుర వంటి రాష్ట్రాల్లో ఎఐకెఎస్ భారీ మరియు విజయవంతమైన రాష్ట్ర స్థాయి పోరాటాలకు నాయకత్వం వహించింది. కార్మిక-రైతు ఐక్యతను బలోపేతం చేయడానికి ఎ ఐ కె ఎస్, సీఐటీయూ మరియుఆలిండియా వ్యవసాయ కార్మిక సంఘం కలిసి సంయుక్త చర్యలు చేపట్టింది.ఎస్ కెఎం మరియు కేంద్ర కార్మిక సంఘాలు కూడా అనేక కీలక సమస్యలపై, భారీ సంయుక్త కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. భవిష్యత్ లో రైతు, కౌలు రైతు, కార్మిక సంఘాలు కలిసి హక్కుల కోసం మరియు భూమి ఆక్రమణలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో రైతు నాయకులు బాల శేఖర్, బాలాజీ, వెంకటేశ్వర్లు, ఖాజాభాస, రామాంజనేయులు, రాజు, రామకృష్ణ రైతులు పాల్గొన్నారు.

# మత్తు ముఠా 'దండు'పాళ్యం: పోలీసుల ఉక్కుపాదం




కర్నూలులో గంజాయి విక్రేతల అరెస్ట్.. 3 కిలోల మత్తు స్వాధీనం

యువతను చిత్తు చేస్తున్న 'నల్ల'వ్యాపారుల ఆట కట్టించిన సి.ఐ. విక్రమసింహ బృందం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నగరంలో పాగా వేసి, యువత నరాల్లో మత్తు విషాన్ని నింపుతున్న గంజాయి ముఠా గుట్టును కర్నూలు నాలుగో పట్టణ పోలీసులు రట్టు చేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఉక్కుపిడికిలికి మత్తు వ్యాపారులు చిక్కారు. శనివారం వీకర్ సెక్షన్ కాలనీలో మెరుపు దాడులు నిర్వహించిన ఖాకీ బలగాలు, ఎనిమిది మంది గంజాయి విక్రేతలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా లింక్.. పక్కా స్కెచ్! పోలీసుల కథనం ప్రకారం.. నందికొట్కూరుకు చెందిన అక్బర్ ఈ మత్తు దందాకు సూత్రధారి. ఒడిశాకు చెందిన రంజిత్ అనే వ్యక్తి ద్వారా గంజాయిని దిగుమతి చేసుకుని, నగరంలోని చెన్నమ్మ సర్కిల్ కేంద్రంగా అక్రమ వ్యాపారాన్ని విస్తరించాడు. ఒడిశా నుండి తెచ్చిన భారీ నిల్వలను చిన్న చిన్న పాకెట్లుగా విడగొట్టి, కాలేజీ విద్యార్థులే లక్ష్యంగా విక్రయించేందుకు నిందితులు వ్యూహం రచించారు. ఖరీదైన మత్తు.. ఖాకీల ఎత్తు! వీకర్ సెక్షన్ కాలనీ సమీపంలోని రెండు ట్యాంకుల వద్ద నిందితులంతా కలిసి గంజాయి పొట్లాలను పంచుకుంటున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు విరుచుకుపడ్డారు. నాలుగో పట్టణ సి.ఐ. విక్రమసింహ ఆధ్వర్యంలో, కల్లూరు తహసీల్దార్ శ్రీ ఆంజనేయులు, ఎస్సైలు చంద్రశేఖర్ రెడ్డి, గోపీనాథ్ బృందం నిందితులను చుట్టుముట్టి తప్పించుకునే అవకాశం లేకుండా బంధించారు. లు పాలైన 'మత్తు'గాళ్లు: పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో అక్బర్‌తో పాటు నగరం నలుమూలలకు చెందిన నిందితులు ఉన్నారు: అక్బర్ (నందికొట్కూరు/కర్నూలు) తెలుగు సాయి (క్షత్రియబాగ్) షికారి చరణ్, వాల్మీకి శ్రీనివాసులు (బంగారుపేట) మల్లెపోగు జయసింహ (మునగాలపాడు) పెద్ద రంగస్వామి (ఆరోరా నగర్) మౌళి కిషోర్, శాంతి వర్ధన్ (శ్రీరామ్ నగర్) సి.ఐ. హెచ్చరిక: 'ఉపేక్షించే ప్రసక్తే లేదు!' ఈ సందర్భంగా సి.ఐ. విక్రమసింహ మాట్లాడుతూ.. నగరంలో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల విక్రయాలపై నిరంతరం నిఘా ఉంటుందని హెచ్చరించారు. "యువత భవిష్యత్తును బుగ్గిపాలు చేస్తున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టం. అక్రమ రవాణాకు పాల్పడితే పీడీ యాక్ట్ ప్రయోగించడానికి వెనకాడం" అని స్పష్టం చేశారు. మత్తుకు బానిస కావొద్దని, అనుమానిత వ్యక్తుల సమాచారాన్ని వెంటనే డయల్ 100 కు తెలియజేయాలని ఆయన ప్రజలను కోరారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సమర్థవంతంగా దాడులు నిర్వహించిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

# నంద్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జి.వి.ఎన్. ప్రసాద్ ఘనవిజయం





చరిత్రలో నిలిచిపోయేలా భారీ పోలింగ్..

ఏకపక్షంగా సాగిన తీర్పు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం జరిగిన నాలుగు ప్రధాన పోస్టుల ఎన్నికలు అత్యంత ఉత్కంఠభరితంగా, రసవత్తరంగా సాగాయి. మండుటెండను సైతం లెక్కచేయకుండా న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో ఏకంగా 90 శాతం పోలింగ్ నమోదైంది. నంద్యాల బార్ అసోసియేషన్ చరిత్రలో ఇంత భారీ స్థాయిలో పోలింగ్ జరగడం ఇదే ప్రథమమని ఎన్నికల అధికారులు వెల్లడించారు. సాయంత్రం వెలువడిన ఫలితాల్లో అధ్యక్ష పదవికి పోటీ చేసిన జి.వి.ఎన్. ప్రసాద్ తన ప్రత్యర్థి జి. రాంప్రసాద్‌పై 261 ఓట్ల భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించి సత్తా చాటారు. మొత్తం 460 ఓట్లు పోల్ అవ్వగా, మెజారిటీ స్థానాల్లో విజేతలు ఏకపక్ష మెజార్టీలతో దూసుకుపోయారు. కోశాధికారి పదవికి జరిగిన పోటీలో ఎం. కృపావతి తన సమీప ప్రత్యర్థి ఏ. శ్రీదేవిపై 201 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించగా, జాయింట్ సెక్రటరీగా సయ్యద్ నూర్ అల్లం ఖాద్రి తన ప్రత్యర్థి డి. చిన్న లింగమయ్యపై 238 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. లైబ్రరీ సెక్రెటరీ స్థానానికి జరిగిన హోరాహోరీ పోరులో మద్దిలేటి తన ప్రత్యర్థి సి. కేసన్నపై 211 ఓట్ల మెజార్టీతో విజేతగా నిలిచారు. ఎన్నికల అధికారులుగా హుస్సేన్ భాష, తిరుపతి, ఎం.ఆర్. కృష్ణారెడ్డి, తాలంకి వెంకటప్రసాద్, కృష్ణ లింగమయ్య వ్యవహరించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రక్రియను ప్రశాంతంగా ముగించారు. గెలుపోటములతో సంబంధం లేకుండా న్యాయవాదులందరూ ఐకమత్యం చాటారని, ఈ విజయం న్యాయవాద కుటుంబానిదేనని అభ్యర్థులు ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. విజేతలకు తోటి న్యాయవాదులు పూలమాలలతో ఘనస్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణ కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి డాక్టర్ పెండెం వెంకటరమణ

సూర్యాపేట ఏప్రిల్ 11 పల్లె వెలుగు

మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెండెం వెంకటరమణ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం ఔషధ నియంత్రణ అధికారి సురేందర్ , వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణ , నిబంధనల బలోపేత దినోత్సవం యొక్క ర్యాలీని అంబేద్కర్ విగ్రహం, ఖమ్మం క్రాస్ రోడ్ నుండి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా పెండెం వెంట రమణ, డి.ఎస్.పి ప్రసన్న కుమార్ ప్రారంభించి స్థానిక పద్మశాలి భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పద్మశాలి భవన్ లో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు ఏప్రిల్ 6 నుండి 11 వ వరకు జరుపుకొనుచున్న ఆరోగ్య వారంలో అరోగ్య అవగాహనా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించి సమాజాన్ని ఆరోగ్య విద్యా ప్రేరణ పెంపొందించామని ఆయన అన్నారు.



నేడు మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడానికి, అవగాహన పెంచడానికి, నివారణ చర్యలను బలపరచడానికి అన్ని ప్రభుత్వ శాఖలు, సమాజం తమ వంతు కృషి చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అందువల్ల కుటుంబం , సమాజం పై ప్రభావం చూపుతున్నదన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి, మాదకద్రవ్యాలు వ్యాపారం చేసేవారు, కలిగివున్నవారు చట్టపరంగా కఠినంగా శిక్షార్హులని, మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.వైద్య చికిత్సలో తన స్వీయ అనుభవంలో జరిగిన విషయం ప్రస్తావిస్తూ 6 సం. బాలుని చేతి వ్రేలు ప్రమాదంలో తెగినప్పుడు తల్లిదండ్రుల సమ్మతి , సమక్షంలో తగినంత మత్తు ఇచ్చి చికిత్స చేయటం జరిగినదని, అయిననూ మత్తులో పిల్లవాడు వున్నప్పుడు తల్లిదండ్రులు బాధకు గురవటం జరిగినదని తెలియజేశారు. ఇటువంటి పరిణామాలు జరిగినప్పుడు వైద్యుల సూచనలు పాటిస్తూ మాత్రమే డ్రగ్స్ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిజిఎమ్ సూపరింటెండెంట్ డా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల అభ్యున్నతికి ఎన్నో ఆశలతో ఉన్నత చదువుల కొరకు పట్టణ ప్రాంతాలకు పంపినప్పుడు వారు ఇటువంటి దురాలవాట్లకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నామన్నారు.మానసిక వైద్య చికిత్స కేంద్రం నిపుణులచే ఏర్పాటు చేయబడినదని, ఎటువంటి మానిక ఒత్తిడి, సంఘర్షణ వున్న వైద్య నిపుణుల సలహా, సూచనలు పాటించాలన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణ కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి డాక్టర్ పెండెం వెంకటరమణ



సూర్యాపేట ప్రతినిధి ఏప్రిల్: 11 పల్లె వెలుగు

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు ఔషద నియంత్రణ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో "మాదకద్రవ్యాల నియంత్రణ మరియు నిబంధనల బలోపేత దినోత్సవం" యొక్క ర్యాలీని అంబేద్కర్ విగ్రహం, ఖమ్మం క్రాస్ రోడ్ నుండి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా పెండెం వెంట రమణ ప్రారంభించి స్థానిక పద్మశాలి భవన్ వరకు నిర్వహించారు. అనంతరం పద్మశాలి భవన్ లో నిర్వహించిన అవగాహనా సమావేశంలో పాల్గొని ఏప్రిల్ 6 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు జరుపుకొనుచున్న ఆరోగ్య వారంలో అరోగ్య అవగాహనా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించి సమాజాన్ని ఆరోగ్య విద్యా ప్రేరణ పెంపొందించామని ఆయన అన్నారు. నేడు మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడానికి, అవగాహన పెంచడానికి, నివారణ చర్యలను బలపరచడానికి అన్ని ప్రభుత్వ శాఖలు, సమాజం తమ వంతు కృషి చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అందువల్ల కుటుంబం మరియు సమాజం పై ప్రభావం చూపుతున్నదన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మత్తు మందులు పండించేవారు, వ్యాపారం చేసేవారు, కలిగివున్నవారు చట్టపరంగా కఠినంగా శిక్షార్హులని, మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. వైద్య చికిత్సలో తన స్వీయ అనుభవంలో జరిగిన విషయం ప్రస్తావిస్తూ 6 సం. బాలుని చేతి వ్రేలు ప్రమాదంలో తెగినప్పుడు తల్లిదండ్రుల సమ్మతి మరియు సమక్షంలో తగినంత మత్తు ఇచ్చి చికిత్స చేయటం జరిగినదని, అయిననూ మత్తులో పిల్లవాడు వున్నప్పుడు తల్లిదండ్రులు బాధకు గురవటం జరిగినదని తెలియజేశారు. ఇటువంటి పరిణామాలు జరిగినప్పుడు వైద్యుల సూచనలు పాటిస్తూ మాత్రమే డ్రగ్స్ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిజిఎమ్ సూపరింటెండెంట్ డా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల అభ్యున్నతికి ఎన్నో ఆశలతో ఉన్నత చదువుల కొరకు పట్టణ ప్రాంతాలకు పంపినప్పుడు వారు ఇటువంటి దురాలవాట్లకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నామన్నారు. సూర్యాపేటలో మానసిక వైద్య చికిత్స కేంద్రం నిపుణులచే ఏర్పాటు చేయబడినదని, ఎటువంటి మానిక ఒత్తిడి, సంఘర్షణ వున్న వైద్య నిపుణుల సలహా, సూచనలు పాటించాలన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ సురేందర్ మాట్లాడుతూ వైద్యుని ప్రిస్క్రిప్షన్ లేకుండా ఏ మెడికల్ షాప్ మందులు ఇవ్వరాదని, యాంటీ బయాటిక్స్ వాడకం ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వాడాలని, ఈ కార్యక్రమం విజయవంతగా నిర్వహణకు తోడ్పడిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి గారికి ప్రత్వేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రగ్ టెస్ట్ లో 200 పాజిటివ్ వచ్చాయని, మానసిక, కుటుంబ సమస్యల వలన కొకైన్, తంబాకు, గుట్కా డ్రగ్స్ వాటికి బానిసలవుతున్నారని, విద్యార్థిగా వున్నపుడు డ్రగ్స్ తీసుకుని తమపై కేసులు నమోదై తమ భవిష్యత్తు ఆగమ్యగోచరం చేసుకోవద్దని సూచించారు. ఈ సందర్భముగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించి వీటిలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ మరియు తృతీయ బహుమతులను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా పెండెం వెంకట రమణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి, సైకియటిస్ట్ డా వివాసవన్, పట్టణ సి.ఐ వెంకన్న, వికాస్ కాలేజ్ ప్రిన్సిపాల్ రమేశ్, డెమొ సంజీవ్ రెడ్డి, జిల్లా కెమిస్ట్ & డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అద్యక్షుడు యమ ప్రభాకర్, పట్టణ అద్యక్షుడు పెండెం విజయ్, ఫార్మాసూటికల్స్ అద్యక్షుడు ముషమ్ హరి, కృష్ణమూర్తి, ఉపేందర్, శ్రీనివాస్ రెడ్డి మరియు ప్రభుత్వ పారమెడికల్ కళాశాల వందన, చందన, తిరుమల, నిర్మల కళాశాలల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తి తీర్చడం అభినందనీయం

సూర్యాపేట ప్రతినిధి ఏప్రిల్: 11 పల్లె వెలుగు



వేసవికాలంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట మండలం రామన్న గూడెం స్టేజి వద్ద నల్గొండ పార్లమెంటు యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు చందాదాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆ గ్రామ సర్పంచ్ అరాల శైలజ వెంకటేశ్వర్లుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు గ్రామాల నుంచి వందల సంఖ్యలో ప్రయాణికులు వచ్చి పోతుంటారన్నారు.వేసవి దృష్ట్యా ప్రజలు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం సంతోషమన్నారు మాజీ జెడ్పిటిసి చింతమల్ల రమేష్, కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, సాయి నేత, సైదులు, రామకృష్ణ, అశోక్, కృష్ణ, రవి, వెంకన్న, అనిల్ కుమార్,మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు

ఆదివారం 12/04/2026

# పూలే స్ఫూర్తితో కుల రహిత సమాజ సాధన కోసం ఉద్యమించాలి

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి.**



**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 11**

సామాజిక విప్లవకారుడు, సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో కులరహిత సమాజ సాధన కోసం ఉద్యమించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి పిలుపునిచ్చారు. శనివారం జ్యోతిబాపూలే 200 జయంతి సందర్భంగా ఎం వి ఎన్ భవన్లో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి సమాజంలో కొనసాగుతున్న కుల వివక్ష,అంటరానితనాన్నీ రూపుమాపడం కోసం పోరాడారని తెలిపారు. సంఘసంస్కర్తగా స్త్రీలు చదువుకోవాలని ఉద్దేశంతో బాలికల పాఠశాలల స్థాపించి సావిత్రిబాయి పూలే ద్వారా స్త్రీలను చైతన్య చేశాడని అన్నారు. సత్య శోధక సమాజ్ ఏర్పాటు చేసి బ్రాహ్మణులను శూద్రులను అన్ని వర్గాల వారికి దాంట్లో చోటు కల్పించి కుల వివక్ష నిర్మూలన కోసం కృషి చేశాడని తెలిపారు. పూలేను అంబేద్కర్ గురువుగా భావించి వారు చూపిన బాటలో కుల నిర్మూలన కోసం చివరి కంటూ పోరాడారని గుర్తు చేశారు. ఆనాడే సమసమాజ స్థాపన కోసం మార్గం చూపిన పూలేని ఆదర్శంగా తీసుకొని నేటి సమాజంలో కొనసాగుతున్న కుల వివక్ష,దోపిడీ,పీడనలకు వ్యతిరేకంగా అన్ని వర్గాలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పూలే స్ఫూర్తితో కులరహిత సమసమాజాన్ని స్థాపించినప్పుడే వారి ఆశయాలు సాధించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ మాజీ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి కెవిపిఎస్ జిల్లా నాయకులు పెరుమాళ్ళ మోష నాయకులు వెంకటేశ్వర్లు,రమేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**-ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

**-టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులను సన్మానించిన సర్వోత్తమ్ రెడ్డి**




**సూర్యాపేట, ఏప్రిల్ 11 పల్లె వెలుగు**

జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎఐసిసి సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక కృష్ణానగర్ కాలనీలో గల వైట్ హౌస్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు,నూతన కమిటీ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజానికి విలువలతో కూడిన జర్నలిజం అవసరమని,ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేసే జర్నలిస్టులు విలువలతో కూడిన జర్నలిజాన్ని అందజేయాలని కోరారు. గతంలో ఒక పార్టీకో, ఒక ఇంటికో పరితమైన మీడియా సంస్థలు నేడు ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న ప్రతి వ్యక్తి జర్నలిస్టుగా కొనసాగుతున్న పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిజం నేడు ప్రమాదంలో పడిందని అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలైన ఇండ్లు,హెల్త్ కార్డులు, ప్రమాద బీమా, గుర్తింపు కార్డులు వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో గతంలో స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి శంకుస్థాపన చేసిన స్థలాన్ని పరిశీలించి, ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటుకు స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు మీద భవనాన్ని నిర్మించేందుకు కూడా తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య తో పాటు నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు లింగాల సాయిబాబా, జాతీయ కౌన్సిల్ సభ్యులు శ్రీరాముల కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి నందిపాటి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు గూడపూరి ప్రభాకర్, దోసపాటి అజయ్ గౌడ్, చివ్వేంల మండల అధ్యక్షులు కొంగల సతీష్, సభ్యులు ఎల్. నాగరాజు, ఏ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్‌లోనే మే ఎండలు- వడదెబ్బల నుంచి రక్షణకు జాగ్రత్తలు సూచించిన అధికారులు






**- పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు**

**- ప్రజలు ఆందోళన**

**- 41-42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవకాశం**

**హైదరాబాద్, ఏప్రిల్ 11 పల్లె వెలుగు**

తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. గత నెల నుంచే భానుడు మండిపోతుండగా, ఏప్రిల్‌లోనే మే నెల వాతావరణాన్ని తలపించేలా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం నుంచే ఉక్కపోత, మధ్యాహ్నం వడగాల్పులతో ప్రజలు బయటకు రావడానికి భయపడుతున్నారు. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం రాష్ట్రంలో సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల మేర గరిష్ఠ ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. రాబోయే 4 నుంచి 5 రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్ నగర్ జిల్లాలో 41 డిగ్రీలు, ఖమ్మంలో 40 డిగ్రీలు నమోదయ్యాయి. ఉత్తర తెలంగాణలో కూడా 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హైదరాబాద్ నగరంలో కూడా 39 డిగ్రీల ఉష్ణోగ్రత కొనసాగుతోంది. ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన జిల్లాల్లో నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్, నారాయణపేట, మహబూబ్ నగర్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో 41 నుంచి 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని అధికారులు హెచ్చరించారు.వృద్ధులు, చిన్నపిల్లలు ఈ ఎండలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 9 గంటల తర్వాతే రహదారులు వెలవెలబోతున్నాయి. ప్రజలు అత్యవసర పనులు తప్ప బయటకు రావడాన్ని తగ్గిస్తున్నారు. వడదెబ్బల నుంచి రక్షణ కోసం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయట తిరగకుండా ఉండాలని అధికారులు సూచించారు. మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవాలను ఎక్కువగా తీసుకోవాలని, తరచుగా నీరు తాగాలని సూచించారు. తలనొప్పి, తల తిరగడం, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని హెచ్చరించారు.

# రైతుల సమస్యలపై హరీష్ రావు ఆగ్రహం

**సిద్దిపేట, ఏప్రిల్ 11 పల్లె వెలుగు**

సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి హరీష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. మార్కెట్ యార్డ్‌లో జరుగుతున్న పరిస్థితులపై అధికారులను ప్రశ్నిస్తూ రైతుల పక్షాన నిలిచారు. పొద్దుతిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజులుగా కొనుగోలు చేయడం లేదని రైతులు తమ గోడును ఎమ్మెల్యేకు వివరించారు. పంటను అమ్మలేక ఇబ్బందులు పడుతున్నామని, తక్షణమే కొనుగోలు ప్రారంభించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను హరీష్ రావు శ్రద్ధగా విన్నారు. ఈ నేపథ్యంలో అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మార్కెట్ యార్డ్‌ను సందర్శించి పరిస్థితిని సమీక్షించి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని, పంట కొనుగోలులో నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపించారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ ప్రాంతాల్లో జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదని ఆయన పేర్కొన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డులను అధికారులు తరచూ సందర్శించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని హరీష్ రావు అన్నారు. రైతులకు సమయానికి రైతు బంధు అందించాలని కోరారు. రైతుల సంక్షేమం పట్ల ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు.పంటను అమ్మలేక ఇబ్బందులు పడుతున్నామని, తక్షణమే కొనుగోలు ప్రారంభించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను హరీష్ రావు శ్రద్ధగా విన్నారు. ఈ నేపథ్యంలో అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మార్కెట్ యార్డ్‌ను సందర్శించి పరిస్థితిని సమీక్షించి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని, పంట కొనుగోలులో నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపించారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ ప్రాంతాల్లో జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదని ఆయన పేర్కొన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.పంటను అమ్మలేక ఇబ్బందులు పడుతున్నామని, తక్షణమే కొనుగోలు ప్రారంభించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను హరీష్ రావు శ్రద్ధగా విన్నారు. ఈ నేపథ్యంలో అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మార్కెట్ యార్డ్‌ను సందర్శించి పరిస్థితిని సమీక్షించి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని, పంట కొనుగోలులో నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపించారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ ప్రాంతాల్లో జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదని ఆయన పేర్కొన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.పంటను అమ్మలేక ఇబ్బందులు పడుతున్నామని, తక్షణమే కొనుగోలు ప్రారంభించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను హరీష్ రావు శ్రద్ధగా విన్నారు. ఈ నేపథ్యంలో అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మార్కెట్ యార్డ్‌ను సందర్శించి పరిస్థితిని సమీక్షించి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని, పంట కొనుగోలులో నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపించారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ ప్రాంతాల్లో జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదని ఆయన పేర్కొన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.పంటను అమ్మలేక ఇబ్బందులు పడుతున్నామని, తక్షణమే కొనుగోలు ప్రారంభించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను హరీష్ రావు శ్రద్ధగా విన్నారు. ఈ నేపథ్యంలో అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మార్కెట్ యార్డ్‌ను సందర్శించి పరిస్థితిని సమీక్షించి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని, పంట కొనుగోలులో నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపించారు. కాలేదని ఆయన పేర్కొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Palleveluguneww9@gmail.com